## మరో ఆరు నెలలు కాల్పుల విరమణ కొనసాగిస్తున్నాం.. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి.. జగన్



2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు మాసాల క్రితం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక వర్గాలు శాంతియుత వాతవారణం రాష్ట్రంలో కొనసాగాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసారు. ప్రజాసంఘాల మనోభావాలను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీతో మాట్లాడి గత ఏప్రిల్ నెల నుండి ఆరు మాసాలుగా కాల్పుల విరమణ కొనసాగించామని, మరో ఆరు మాసాలు ప్రజల విజ్ఞప్తుల మేరకు కాల్పుల విరమణ కొనసాగిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ సోమవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 4 నవంబర్ 2025 | 16 పేజీలు





# ట్రాన్స్ పోర్ట్ జీరో దందా...

2లో

- సర్కార్ ఖజానాకు గండి
- పన్నులు, జీఎస్టీ ఎగవేత
- ట్రాన్స్ పోర్టులో నకిలీ బిల్లులు...
- బతుకు భారమై ఉపాధి కరువై



ధన దాహం.. వారి ధనదహానికి ప్రకృతి పర్యావరణం, కొండలు, గుట్టలు అంతరించిపోతున్నాయి.. ఇవి చాలవన్నటు అవినీతి,అక్రమాలకు పాల్పడటంలో సరికొత్త విధానాలను గ్రానైట్ వ్యాపారులు అవలంభిస్తున్నారు. ధనార్జానే వారి ప్రధాన లక్ష్యం.. ఇంకే ముంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయం రాకుండా గండి కొడుతున్నారు.. ట్రాన్స్ పోర్టులో నకిలీ బిల్లులు... పన్నులు, జీఎస్టీ ఎగవేత ఇలా గ్రానైట్ మాఫీయా అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. సర్కార్ ఖజానాను లూటీ చేస్తున్న ఇల్లీగల్ గ్రానైట్ ట్రాన్స్ పోర్ట్ వ్యవహారంపై వార్త కథనం..

*కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త*

## అందనంత దూరపు లోకాలకు.. అమ్మతోనే వెళ్ళిపోతున్న..

**మూడు నెలల చిన్నారి మృత్యువాత.. కలిఘోరం..**

3లో



## ఆహార కల్తీ రాజ్యమేలుతున్న సిరిసిల్ల



- నిబంధనలు తూట్లు, ప్రజా ఆరోగ్యానికి పాట్లు
- అనుమతుల రహిత హోటల్స్ అనేకం
- ఫ్రిజ్ ఫుడ్ మరుసటి రోజు విక్రయం
- ఫుడ్ సేఫ్టీ పర్యవేక్షణలు తనిఖీలు శూన్యం
- నమూనాల సేకరణ ఎక్క ల్యాబ్ రిపోర్టులేమీ కనిపించవు

2లో

రాజన్న సిరిసిల్ల,(ప్రభాతవార్త) : రాజన్న సిరిసిల్ల పట్టణంలో ఆహార కల్తీ విక్రేతల సంచలనం కొనసాగుతోంది అని స్థానికులు, ప్రజా సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అనుమతులు లేకుండానే నడిచే హోటల్స్, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ పాయింట్లు, స్ట్రీట్‌ఫుడ్ కేంద్రాలు మరియు భోజన హోటలు అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయిస్తున్నట్టు ప్రజలంతా ఆరోపిస్తున్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన 26 టేకు దుంగలను పట్టుకున్న అటవీశాఖ అధికారులు

**కేసులు నమోదు మిగతా వారి కోసం గాలింపు**

2లో



వార్త కథనానికి స్పందన

# ట్రాన్స్ పోర్ట్ జీరో దందా

మొదటిపేజీ తరువాయి

## రవాణా పేరిట దోపిడి:....

గ్రానైట్ వ్యాపారం పేరిట అనుమతులు పొంది మైనింగ్ మాఫియాగా మారిన వ్యాపారులు అడ్డగోలు దోపిడీ లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. పాలిషింగ్ ఫ్యాక్టరీలు భారీగా ఏర్పాటు చేశారు.కరీంనగర్ జిల్లాలో సుమారు 500 పైచికలకి పైగా గ్రానైట్ బ్లాకుల కటింగ్ ప్యాక్టరీలు నెలకొల్పి అందినకాడికి దోచుకుంటున్నారు..ఒకప్పుడు ముడిసరుకు ఇతర దేశాలకు రవాణా చేసిన వ్యాపారులు ఇక్కడే పాలిషింగ్ యూనిట్లు పెట్టి గ్రానైట్ తయారుచేయడం మొదలుపెట్టారు.వాటిని మార్కెట్ చేసుకునేందుకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో దుకాణాలు తెరిచారు.తయారుచేసిన గ్రానైట్ ను దుకాణానికి తరలించేందుకు సైతం అక్రమ మార్గాలని ఎంచుకున్నారు.ఒకే నెంబర్ పై పలు రవాణా వాహనాలు ఉండటం,ఒకే బిల్లుపై గ్రానైట్ రవాణా చేయడంతో గుట్టు చప్పుడు కాకుండా దోచుకుంటున్నారు. నకిలీ బిల్లులు పెట్టి అడిగితే తప్ప అనుమతులు చూపించకుండా రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.తనిఖీల్లో సైతం పట్టుబడకుండా రవాణా చేయడం లో వాళ్లకు వాళ్ళే సాటి.పన్నులు కట్టకుండా పనులు చేయించడంలో ప్రతి పనికి ఒక బ్రోకర్ ఉండటం కూడా మైనింగ్ వ్యాపారంలో సాధ్యమవుతుందంటే ఏ స్థాయిలో దోచుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు.

## జీఎస్టీ ఇలా:...

భారతదేశం అంతటా ఇళ్ళు, దేవాలయాలు, వాణిజ్య భవనాలు,స్మారక చిహ్నాలలో పాలరాయి,గ్రానైట్ బ్లాకులు ఉపయోగిస్తారు. గ్రానైట్ పై కొత్త జీఎస్టీ ఏం చెబుతుందంటే... ముడి పాలరాయి 5 శాతం, మెరుగుపెట్టిన పాలరాయి( ప్రాసెస్ చేయబడిన టైల్స్/స్లాబ్‌లు) 18 శాతం, ముడి గ్రానైట్ రఫ్ బ్లాక్స్ 5 శాతం,పాలిష్ చేసిన గ్రానైట్ పూర్తయిన టైల్స్/స్లాబ్‌లు 18 శాతం, అలంకార వస్తువులు శిల్పాలు, కుండీలపై 5శాతం జీఎస్టీ కట్టాల్సి ఉంటుంది...కానీ వాటిని కట్టకుండా ఉండేందుకు ఒక ముఠాగా ఏర్పడి అక్రమ పద్ధతిలో మార్బుల్ ట్రాన్స్ పోర్టులో నకిలీ బిల్లులు ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి..ఈ బిల్లులు చూస్తే ఎవరికి అనుమానం రాదు.ఇదంతా ప్రభుత్వానికి కట్టాల్సిన జీఎస్టీ,గనులు భూగర్భ శాఖకు కట్టాల్సిన పన్ను ఎగవేసేందుకు ఇటువంటి పద్ధతులను ఉపయోగిస్తున్నట్లు సమాచారం..సంబంధిత అధికారులు ఈ వ్యవహారాన్ని ఎందుకు గుర్తించడం లేదు, ఒకవేళ గుర్తించిన మాకు చెల్లించేది చెల్లిస్తే చాలు, ప్రభుత్వానికి చెల్లిస్తే మాకు ఏం వస్తుంది అనుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు... ఈ విషయంపై వివరణ కోరేందుకు ప్రభాతవార్త గనులు భూగర్భ శాఖ కార్యాలానికి వెళ్లగా అధికారులు అందుబాటులో లేరు.గత వారం రోజులగా ఫోన్ లకు స్పందించడం లేదు..

## ఉపాధి కరువై: ...

వ్యాపారాలు ఏర్పాటుచేసి స్థానికంగా ఉన్నవారికి ఉపాధి కల్పిస్తామని నమ్మబలికి నిండా ముంచారంటూ గ్రానైట్ బాధిత గ్రామాల యువతతో పాటు జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని గ్రానైట్ క్వారీలు, కటింగ్ ఫ్యాక్టరీల్లో 90 శాతం ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉపాధిలో ఉండడం, కేవలం 10 శాతం మాత్రమే స్థానికులు ఉపాధి పొందుతున్నట్లు సమాచారం.జిల్లాలోని గ్రానైట్ క్వారీలు, ఫ్యాక్టరిలను ఇతర రాష్ట్రాల వాళ్ళు లీజుకు తీసుకున్నట్లు తెలుస్తోంది. స్థానికులకు ఉపాధి అవకాశాలు అంటూ గ్రానైట్ సామ్రాజ్యాన్ని విస్తరించి అందినకాడికి దండుకొని స్థానికులకు ఉపాధి ఇవ్వకపోగా వారి వ్యాపారాలను సైతం స్థానికేతరులైన ఇతర రాష్ట్రాల వారికి కట్టబెట్టారు. ప్రస్తుతం గ్రానైట్ వ్యాపారం అంతా వేరే రాష్ట్రాల వ్యాపార చేతుల్లోకి వెళ్లడంతో గతంలో ఉపాధి పొందిన 10 శాతం మంది కూడా రోడ్డున పడే పరిస్థితి నెలకొంది.... ఒకవైపు ప్రభుత్వానికి చెల్లించాల్సిన సినరేజీ ... నిధులు ఎగ్గొట్టారు...మరోవైపు స్థానికులకు ఉపాధి లేకుండా చేశారు..ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి పేరిట పూడ్చలేనంత విధ్వంసం జిల్లాలో జరిగిందని మేదావులు చర్చించుకుంటున్నారు..ఇక ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు మేల్కొని ప్రభుత్వ ఖజానాకు గండిపడకుండా చూడాలని,అదే విధంగా కరీంనగర్ జిల్లా మరో ఎడారి ప్రాంతంగా మారకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆహార కల్తీ రాజ్యమేలుతున్న సిరిసిల్ల

నిబంధనలు తూట్లు, ప్రజా ఆరోగ్యానికి పాట్లు

అనుమతుల రహిత హోటల్స్ అనేకం

ఫ్రిజ్ ఫుడ్ మరుసటి రోజు విక్రయం

ఫుడ్ సేఫ్టీ పర్యవేక్షణలు తనిఖీలు శూన్యం...

నమూనాల సేకరణ ఎక్క ల్యాబ్ రిపోర్టులేమీ కనిపించవు...

**రాజన్న సిరిసిల్ల,(ప్రభాతవార్త) :** రాజన్న సిరిసిల్ల పట్టణంలో ఆహార కల్తీ విక్రేతల సంచలనం కొనసాగుతోంది అని స్థానికులు, ప్రజా సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.అనుమతులు లేకుండానే నడిచే హోటల్స్, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ పాయింట్లు, స్ట్రీట్‌ఫుడ్ కేంద్రాలు మరియు భోజన హోటలు అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయిస్తున్నట్టు ప్రజలంతా ఆరోపిస్తున్నారు.

పట్టణంలోని నిత్యవసరాల మార్కెట్‌లో పెరిగిన డిమాండ్‌ను బట్టి అనేక రెస్టారెంట్లు తెరవబడినప్పటికీ వాటిలో అనుభవం లేకపోవడం, వంటనియమాలు,శుభ్రత పరంగా నియమాలకు విరుద్ధంగా జరుగుతోందని స్థానికుల ఫిర్యాదులు ఉన్నాయి. వంటల తర్వాత మిగులిన ఆహారాలను ఫ్రిజ్‌లలో నిల్వ చేసి మరుసటి రోజు పునఃప్రయోజనంగా పైపై శుద్ధి చేసి విక్రయించడం,తక్కువ నాణ్యత గల పదార్థాలను ఉపయోగించడం వంటి ప్రవర్తనలు ప్రజా ఆరోగ్యానికి హానికరమేనని పలువురు ప్రజా సంఘాలు పేర్కొన్నాయి.

ఆ విషయాలను పట్టణంలో పరిశీలిస్తే ఫుడ్‌సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ కు స్పష్టంగా లోపాలున్నట్టు ఫిర్యాదులు ఉన్నాయి.స్థానికులు, వినియోగదారుల సంఘాలు మరియు చిన్నపెద్ద వ్యాపార ప్రతినిధులు ఒప్పుకుంటున్న విషయమేమిటంటే: సరైన రిజిస్ట్రేషన్, అనుమతులు లేకుండా పనిచేసే కేంద్రాలపై దాడులు లేకపోవటం, నమూనాల సేకరణలో నిరంతరత లేకపోవటం ఇవి ఆహార భద్రత నియమావళిని అమలు చేయడంలో అవరోధంగా మారుతున్నాయని వారు చెబుతున్నారు.

## ప్రజా సంఘాల సూచనలు స్పష్టం:

ఫుడ్ విక్రేతులపై తక్షణ చర్యగా నిర్దిష్ట నియమావళి ప్రకారం నోటీసులు జారీ చేయాలి... ఏ మేరకు అనుమతులు లేకపోయి అదే విధంగా కొనసాగితే కేంద్రాలను సీజ్ చేసి అవసరమైన కేసులు నమోదు చేయాలి... ఏడాదిలో కనీసం ప్రాతినిధ్య నమూనాలను సేకరించి గుర్తింపు ల్యాబ్ కు పంపించి ఫలితాల ఆధారంగా వ్యాపారాలపై చర్యలు చేపట్టాలి... అనుమతి,శుభ్రత ప్రమాణాల ఉల్లంఘనలో నిబంధనలకు విరుద్ధంగా అనుమానం ఉన్నట్లయితే విచారణలు చేయాలి. ఫుడ్ సేఫ్టీ అధికారులపై బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఉన్నప్పటికీ స్థానిక పర్యవేక్షకులు,ఫుడ్‌సేఫ్టీ యూనిట్లు కల్తీ ఫుడ్ ను విక్రయించడంతో ప్రజల్లో నిరసనకు కారణమవుతోంది. స్థానికులు, నిత్యవసర వినియోగదారులు కల్తీ ఫుడ్డు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని బలంగా కోరుతున్నారు. ప్రజా ఆరోగ్యం పక్కన పెట్టి వారిపై ఆదాయాన్ని ప్రాధాన్యం ఇచ్చే పనులపై తగిన శాస్త్రీయ, చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి. ఫుడ్‌సేఫ్టీ అధికారుల ఒక స్పష్టమైన వివరణ ఇంకా అందలేదు. వినియోగదారుల సంఘాలు మరియు ట్రేడ్ అసోసియేషన్లు మేనేజ్‌మెంట్‌కి ఆలస్యమైన తీరుకు సంబంధించిన నిరసనలు జారీ చేశాయి.మరియు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లాలని అని కోరుతున్నాయి. ఇప్పటికే పలువురు స్థానికులు అనారోగ్య,పేగు సమస్యలు వంటి ఆరోగ్యసంబంధిత రోగాలు వస్తున్న వినిపించినా, సమగ్ర నమూనాపరీక్షల ఆధారంగా చర్యలు తనిఖీలు జరగాల్సిన అవసరముందని ప్రజా సంఘాలు కూడా సూచిస్తున్నారు. నగర ప్రజలు, ఆహార ప్రియులు మరియు వినియోగదారులు ఒకటే డిమాండ్ చెప్తున్నారు

## నాణ్యతా ప్రమాణాలను అమలు చేయండి;

లేకపోతే వారికి పరిశుభ్రమైన ఆహార భద్రత ఉంది అనే అనుమానం సరిచేయండి. స్థానికుల ఆగ్రహాన్ని వారివారి ఆవేదనతో మాత్రమే కాకుండా, దృఢమైన సాంకేతిక చర్యల ద్వారా కూడా తీర్చవల్సిన అవసరం ఉన్నది. సంబంధిత ఫుడ్‌సేఫ్టీ అధికారి,రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ దృష్టి దృష్టి సారించి కల్తీ ఫుడ్ చేస్తున్న హోటల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

## మరో ఆరు నెలలు కాల్పుల విరమణ కొనసాగిస్తున్నాం..

## మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి.. జగన్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు మాసాల క్రితం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక వర్గాలు శాంతియుత వాతవారణం రాష్ట్రంలో కొనసాగాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసారు. ప్రజాసంఘాల మనోభావాలను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీతో మాట్లాడి గత ఏప్రిల్ నెల నుండి ఆరు మాసాలుగా కాల్పుల విరమణ కొనసాగించామని, మరో ఆరు మాసాలు ప్రజల విజ్ఞప్తుల మేరకు కాల్పుల విరమణ కొనసాగిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ సోమవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఆరు మాసాలు క్రితమే కాల్పుల విరమణను ప్రకటించిన మావోయిస్టు పార్టీ మా వైపు నుండి ఎలాంటి తప్పిదాలు జరగకుండా అనుకున్న పద్ధతులను ఆచరిస్తూ శాంతియుత వాతవారణం రాష్ట్రంలో కొనసాగేలాగా వ్యవహరించామని, ఇదే శాంతియుత వాతవారణం ఇప్పుడు మరో ఆరు మాసాలు కొనసాగిస్తామని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో స్పష్టం చేసారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో ఆరు నెలల పాటు కాఉ్పల విరమణ పాటిస్తూ గతంలో కొనసాగిన విధంగానే మావోయిస్టు పార్టీ నుండి శాంతియుత వాతవారణాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తామని, ప్రభుత్వం వైపు నుండి గతంలో వ్యవహరించిన విధంగానే శాంతియుత మార్గం ఉండాలని కోరుకుంటున్నామని జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న శాంతియుత వాతవరణాన్ని భంగం చేయుటకు ప్రయత్నాలు చేస్తుందని మావోయిస్టు పార్టీ తన లేఖలో ఆరోపించింది. ఇలాంటి ప్రయత్నాలకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు, అన్ని సామాజిక వర్గాలు సంఘాలు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాటాలని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో విజ్ఞప్తి చేసారు.



వార్త కథనానికి స్పందన

# అక్రమంగా నిల్వ ఉంచిన 26 టేకు దుంగలను పట్టుకున్న అటవీశాఖ అధికారులు

కేసులు నమోదు మిగతా వారి కోసం గాలింపు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** టేకు చెట్టుపై గొడ్డలి వేటు, రాత్రి వేళలో టేకు చెట్లు నరికివేత, ఆ క్రమంగా తరలింపు అనే కథనం వార్త తెలుగు జాతీయ దినపత్రికలో ఈ నెల 3 సోమవారం ప్రచురితం కాగా స్పందించిన అటవీశాఖ అధికారులు జగిత్యాల మండలం కల్లెడ గ్రామంలో సోదాలు చేయగా ఓ వ్యక్తి ఇంట్లో, ఇతర ప్రాంతాలలో అక్రమంగా నిలువ ఉంచిన 26 టేకు దుంగలు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో సోమవారం అటవీ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా గ్రామానికి చెందిన రాళ్లబండి సత్తయ్య చెందిన దుగోడా మెషిన్ దగ్గర అక్రమంగా నిల్వచేసిన 12 టేకు దుంగలను, ఇతర ప్రాంతాల్లో 14 టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు వాటి విలువ మొత్తం 31,000 రూపాయలు కాగా దొరికిన టేక్ కర్రలు సర్వేనెంబర్ 435 రెవెన్యూ గుట్టకు సంబంధించినది గా విచారణలో గుర్తించారు. అక్రమ నిల్వచేసిన వారిపై కేసు నమోదు చేసి టేకు కర్రలను గవర్నమెంట్ టింబర్ డిపోకు తరలించారు, మిగిలిన నేరెస్తుల గురించి గాలింపు కొనసాగిస్తున్నామని, అనుమతులు లేకుండా టేకు కర్రను ఎవరైనా తరలించిన, వాడిన వారిపై అటవీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని అటవీ అధికారులు తెలిపారు, ఈ దాడులో డిఆర్ఓ సారంగాపూర్ జి. రవికుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సారంగాపూర్ గోపాల్, కల్లెడ బీట్ ఆఫీసర్ ఎం రవీందర్ నాయక్, ప్రేమ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడిల్లో ఎగ్ బిర్యాని ఏది?

నిధుల లేమితో చేతులెత్తేసిన వైనం

కేంద్రాల్లో కొరవడిన సౌకర్యాలు

**కోనరావుపేట ప్రభాతవార్త :** అంగన్వాడీల్లో హాజరు శాతం పెంచి చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం జూన్లో ఎగ్ బిర్యాని పథకాన్ని అంగన్వాడీల్లో అట్టహాసంగా ప్రారం భించింది. కానీ కొన్ని కేంద్రాల్లో కొరవడిన సౌకర్యాలు, నిధుల లేమితో ఎగ్ బిర్యాని సొంత ఖర్చులతో భరించి "లేమని టీచర్లు చెప్పడంతో ఎగ్ బిర్యాని పథకం ఒక్కరోజుతోనే ముగిసి పోయాయి. అంగన్వాడీల పాత్ర క్రీయాశీలకం..ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర క్రీయాశీలకంగా మారింది. కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం సంస్కరణలు చేపట్టింది. ఇందులో భాగంగానే చిన్నారులకు ఎకరూప దుస్తులు, పక్క భవనాలకు నిధులు మంజూరు చేస్తూ పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. పౌష్టికాహార లోపంతో చిన్నారులు బాధపడకుండా ఉండేందుకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో గుడ్లు, పాలు, బాలమృతం పిల్లలకు మధ్యాహ్న భోజనంతో పాటు చిరుతిళ్లను అందిస్తున్నారు. పోషకాహారాన్ని మరింత బలోపేతం చేస్తూ ఆరోగ్య లక్ష్మీ పథకంలో భాగంగా ఈ ఏడాది జూన్ 11న ఎగ్ బిర్యాని పథకాన్ని అమలులోకి తెచ్చారు. పథకం అమలులో ఆరంభంలో నే శూరత్వం ప్రదర్శించిన అధికారులు అనంతరం పథకాన్ని అమలు చేయడంలో అధికారులు ఆసక్తి చూపడం లేదు.నిలిచిపోయిన ఎగ్ బిర్యాని.ఎగ్ బిర్యాని ఒక్కరోజుతోనే నిలిచిపోయింది. కొనరావుపేటమండలం లోని47 కొనరావుపేట అంగన్వాడీ కేంద్రాలుండగా, ఇందులో మొత్తం పిల్లలు 2129 గర్భవతులు 239 బాలింతలు 195మంది ఉన్నారు. వీరికి అంగ న్వాడీలో రోజు పాలు గుడ్డుతో కూడిన భోజనం అందిస్తున్నారు. అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో పిల్లలనుతల్లిదండ్రులను ఆక ర్షించి కేంద్రాల్లోకి పిల్లల ప్రవేశాలను పెంచేందుకు ప్రభుత్వం ఈ ఏడాది ఎగ్ బిర్యాని పథకానికి శ్రీకారం చుట్టింది. జూన్ లో మండలంలోని అన్ని ఆంగన్వాడీల్లో ఎగ్ బిర్యాని తయారు చేసి పిల్లలకు పెట్టారు అప్పటినుంచి ఇప్పటి వరకు పెట్టలేదు అంగన్వాడి కేంద్రంలో ఉండే బియ్యం, ఆహార పదార్థాలతో వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యాని అందిం చాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కానీ ప్రభుత్వం ఎలాంటి అదనపు నిధులు కేటాయించకపోవడంతో ఎగ్ బిర్యాని పథకం ఆదిలోనే అపోయింది.

## ప్రభుత్వం ప్రకటన లకే పరిమితం

సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి పూజం విమల.

ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం అవుతుంది. అంగన్వాడీలలో పిల్లల సంఖ్య పెరగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఎగ్ బిర్యానీ పథకాన్ని అమలు చేసింది కానీ ఈ పథకాన్ని ప్రారంభించిన కొన్ని రోజులకి అమలు చేయడం మర్చిపోయారు ప్రభుత్వం వెంటనే అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆమె అన్నారు.

# అందనంత దూరపు లోకాలకు.. అమ్మతోనే వెళ్ళిపోతున్న..

## మూడు నెలల చిన్నారి మృత్యువాత.. కలిఘోరం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

భారత భూమి పుణ్యభూమి.. భారత గడ్డ కర్మభూమి.. ఎందరో ఋషులు.. త్యాగధనులు జన్మించిన పవిత్ర భూమిఅని, అనాడే ప్రపంచ విజేత అలగ్జాండర్ భారత గడ్డపై అన్న మాటలు. గుర్తుకోస్తున్నా.. ఈ కలికాలంలో ఏం జరుగుతుందో.. విధి ఎప్పుడు వక్రీకరిస్తుందో.. పంచభూతాలను సైతం కలి పురుషుడు కబలించుకుపోతున్నాడు. అలాంటి సంఘటనలు పది రోజుల వ్యవధిలో 60మంది మృత్యువాత పడి భారతభూమి రక్తపు దారలతో.. మాంసపు ముద్దలతో నవనాగరిక లోకానికి నిత్యం ఎక్కడో ఒక చోట దర్శనమిస్తున్న మనందరిలో మార్పు ఎక్కడ కనిపించడం లేదు.. ఇక వస్తదో.. రాదో.. చెప్పలేని సమకాలిన కలిగడియలు. అలాంటివి గుండెలను తరక్కుపోయే.. కన్నీంటి పర్యాంతమయ్యే సంఘటన సోమవారం ఉదయం 6.15నిమిషాల సమయంలో తాండూర్ నుండి హైద్రాబాద్‌కు బయలుదేరిన రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ బస్సు మిర్జాగూడ శివారులో టిప్పర్ లారీతో డీకొన్న ప్రమాదంలో ఆ ప్రాంతంలో రక్తం ఏరులై పారింది. జన్మనిచ్చిన తల్లితో పాటు తన కడుపులో నవమాసాలు వెచ్చటి పొత్తి కడుపు పొరల్లో కునుకుతీసిన ఈ చిన్ని బిడ్డ ఈ భూ ప్రపంచంపైకి వచ్చి పట్టుమని మూడు మాసాలైన నిండుగా నిండకముందే విధి వంచిత ఆ చిన్నారి ప్రమాదంలో తన తల్లి షేలేనా బేగంను వదిలి ఉండక అమ్మతోనే అందనంత దూరపు లోకాలకు వెళ్లిపోయిన దర్ఘటన, సంఘటన స్థలంలో తల్లిబిడ్డల మృతదేహాలను రోడ్డుపై వేసినప్పుడు వేలాది మంది ప్రజల కన్నీటి దారలు మొంథా తుఫాన్ వరద తాకిడిని మరిపించిందంటే అతిశయోక్తి కాదు.

సృష్టిలో మరోసారి కలిపురుషుడు చావుకు లేత, ముదురు అన్న తేడాలు ఉండవు. అని నిరూపించిన దుర్ఘటన ఈ మీర్జాగూడ సంఘటన.

**అమ్మ లేవడం లేదు.. నాన్న ఆసుపత్రిలోనికి వెళ్లాడు.. దిక్కుతోచని స్థితిలో ఆ ముగ్గురు చిన్నారులు**

సోమవారం మీర్జాగూడ ప్రమాద దుర్ఘాటన 21 కుటుంబాలలో విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో 33 సంవత్సరాల వయస్సున ఒక మహిళ అక్కడిక్కడే మృతి చెందగా, తండ్రికి తీవ్ర గాయాలు కావడంతో ఆ పక్కనే ఉన్న చేవేళ్ల ఆసుపత్రికి తరలించారు. వారి కడుపులో పుట్టిన ముగ్గురు చిన్నారులు అదృష్టవశాత్తు ప్రమాదం నుండి సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. ఒకవైపు తల్లి మరణం. మరోవైపు చావు బ్రతుకుల్లో తండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో ఆ చిన్నారులకు ఏం జరుగుతుందో ఎక్కడ ఉన్నామో.. నోరు మెదపని అయోమయ స్థితిలో భయం గుప్పిట్లో బిక్కు బిక్కుమంటూ దిక్కులు చూస్తున్నారే తప్ప. తల్లి చనిపోయిందన్న విషయం వారికి దోహదపడడంలేదు. ఎవరితో మాట్లాడే ధైర్యం లేదు. కంటనీరు పెట్టడం, దిక్కులు చూడడం వారి వంతు కాగా, తండ్రికి ఏం జరుగుతుందో తెలియని నిస్సాహాయస్థితిలో పోలీసులు



కూర్చొబెట్టిన వ్యానులో ఈ అనంతమైన సృష్టిలో వాళ్ల ఆలోచనలు గాలిలో తేలిపోతున్నాయి. ఈ చిన్నారులను చూసి కంటతడి పెట్టనివారంటూ లేరు.

**అన్న నువ్వు సూపర్ పోలీస్‌వే.. నీ లాంటి పోలీస్ ప్రతి పిఎస్‌లో ఒకరు ఉండాలన్న..**

చేవేళ్ల మీర్జాగూడ సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో హుటాహుటిన 6.40 నిమిషాల ప్రాంతంలో సంఘటన ప్రాంతానికి చేవేళ్ల సిఐ శ్రీధర్ తన అనుచర ఘనంతో మనోవేగంతో సంఘటన స్థలాన్ని చేరుకుని, తనకు ఉన్న సమయస్ఫూర్తితో చుట్టుపక్కల రైతుల వద్ద ఉన్న మూడు జెసిబి వాహనాలను తీసుకువచ్చి బస్సులో ఇరుక్కుపోయిన వారిని.. కంకర కుప్పలో పీకలాదాక మునిగినవారిని అష్టకష్టాలు పడుతూ అరగంట పాటు ఆ సూపర్ పోలీస్ అన్న చేసిన వీరోచిత పోరాటంతో చాలా మందినే సజీవంగా బ్రతికించాడు. దురదృష్టవశాత్తు రెస్క్యూ చేస్తున్న సిఐ శ్రీధర్ కాలు మీదుగా జెసిబి టైర్ వెళ్లడంతో ఆయన తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన బస్సు ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులతో పాటు సిఐ శ్రీధర్‌ను ఆసుపత్రికి తరలించి తోటి పోలీసులు చికిత్స అందించారు. సిఐ శ్రీధర్ ధైర్య సాహసాలతో పదిమందికి పైగా బ్రతికించారు. వృత్తి నిబదద్ధత అంటే పోలీసు అన్న.. నిజంగా నువ్వే.. సూపర్ పోలీస్.. నీలాంటి పోలీసు పి.ఎస్.కు ఒకలుండాలన్న అంటూ జనం కోరుకుంటున్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

గోదావరిఖని, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ అన్నారు. అంతర్గాం మండలంలోని విస్సంపేట గ్రామంలో పిఎసిఎస్ మేడిపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి, ప్రభుత్వం అందించే మద్ధతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు, రైతులున్నారు.



## అధికారుల తప్పులతో ప్రమాదాలకు గురవుతున్న కార్మికులు

.. యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 ప్రాజెక్ట్‌లో అధికారుల తప్పిదాల వల్ల కార్మికులు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్‌సిఇయు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గడిచిన నెల రోజుల్లో నాలుగు ప్రమాదాలు చోటు చేసుకున్న యాజమాన్యం అధికారులపై తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. సోమవారం కూడా ఓసిపి3 ప్రాజెక్టులో కృష్ణ షావెల్ వద్ద డంపర్ లోడ్ తీసుకునే క్రమంలో డంపర్ వెనుక భాగం గ్యాలరీలో దిగబడి తృటిలో ప్రమాదం తప్పిందని, కార్మికులు ప్రమాదాలు జరిగే పరిస్థితులను చెబుతున్నా కూడా అధికారులు పెడచెవిన పెడుతూ, సమస్యలు చెప్పిన వారిపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతూ, కార్మికులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కార్మికుల రక్షణను భంగం కలిగిస్తూ, సింగరేణి సంస్థను నిర్వీణ్యం చేసే మోసపూరిత కుట్రలు మానుకోకపోతే కార్మికులను, సింగరేణి సంస్థను కాపాడుకునే దిశగా భవిష్యత్తులో తీవ్ర ఉద్యమాలకు శ్రీకారం చుట్టవలసి వస్తుందని హెచ్చరించారు.




## బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ వినతిపత్రం



సుల్తానాబాద్,ప్రభాతవా

బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం అదనపు తహసిల్దార్ రాకేష్ కు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందచేశారు. జేఏసీ జిల్లా కో కన్వీనర్ ఆరేపల్లి జై కార్ బాబు, మాతంగి రేవంత్, పొన్నం చంద్రయ్య గౌడ్, న్యాతరి శ్రీనివాస్, క్యాదాసి రమేష్ సంకెనపల్లి లక్ష్మణ్, తదితరులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో 9వ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ చేసి, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించాలన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం, 20వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన, 9200 కోట్లలో కేవలం, 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. విద్యా ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం 40,000 కోట్లు తక్షణమే ఖర్చు చేసి, కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని కోరారు. అన్ని నామినేటెడ్, కమిషన్ బోర్డులలో, సలహా మండలలో 90!! బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవా



మ్తండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పాండవులగుట్ట శ్రీ.ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా సోమవారం జరిగింది మండలంలో కొలువైన అయ్యప్ప స్వామి కృప వల్ల ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పాడిపంటల తో విలసిల్లాలని భక్తులు కోరారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామరావు హాజరై నూతన ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు ఎమ్మెల్యే వెంట అయ్యప్ప భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణం లోని శ్రీ సాయిరామ ఆలయంలో ఆలయ ఉపాలయాలుగా నిర్మించే శ్రీ దత్తాత్రేయ స్వామి, లలితాంబిక, శ్రీ రమ సహిత సత్య నారాయణ స్వామి ఆలయాల నిర్మాణాలకు సోమవారం తెల్లవారుజామున శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుద్ధి కోసం గణపతి పూజ, పుణ్యాహవాచనము, స్థాపిత యంత్రాలకు అభిషేకం



చేసి నవగ్రహ ధాన్యాలు, నవరత్నాలు వేశారు. ఈ సందర్భంగా అర్చకులు శివపురం వినయ్ శర్మ, రమేష్ శర్మలు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తెల్లవారుజామున శంకుస్థాపన చేయడం జరిగిందని సంవత్సరం లోపు ఆలయాన్ని పూర్తి చేసి భక్తుల దర్శనార్థం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులతో పాటు ఏవో కాంతా రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రంజిత్ లతోపాటు భక్తులు కుటుంబ సభ్యులతో ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ బాలె నర్సయ్య, డైరెక్టర్లు గడ్డం కిరణ్, నిమ్మల శ్రీనివాస్, నేమూరి భూమయ్య, రాచకొండ దేవరాజం, పెంట అరవింద్, కోటగిరి నాగభూషణం, అల్లె సదాశివ్, చిలువేరి విద్యాసాగర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఆలయంలో పూజలు నిర్వహించుకున్న ట్రైనీ డిప్యూటీ కలెక్టర్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :





మండలంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న స్వామివారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా ట్రైని డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటరమణ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ హరిణికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనం అందజేసి, స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సర్వేయర్ కుమారస్వామి రెవెన్యూ సిబ్బంది రమ్యశ్రీ, రాకేష్, రనీస్, ఆలయ చైర్మన్ కటకం రాజేశం, ధర్మకర్తలు లక్ష్మీనరసయ్య, వేణుగోపాల్, రాజారెడ్డి, రాజేశం గౌడ్, రమేష్, మధు, ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, మాజీ సర్పంచ్ తోట శారద లింగారెడ్డి, మాజీ ఎంపీపీ తోట నారాయణ, మాజీ ఉపసర్పంచ్ విఠల్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జగ్గాసాగర్ లో ఘనంగా కార్తీక దీపోత్సవం కార్యక్రమం

11వేల దీపాలను వెలిగించిన మహిళలు.





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో సోమవారం సాయంత్రం స్థానిక శ్రీ సీతారామాంజనేయ దేవాలయంలో కార్తీక మాస దీపోత్స వం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని 11వెల దీపాలను వెలిగించగా.. ఇట్టి దీపాలను శివలింగం, త్రిశూలం, ఓం, స్వస్తిక్, శంకు చక్రాలతో కూడిన విష్ణు నామం జై శ్రీరామ అనురూపాలలో అందంగా అలంకరించారు. దీపాల అలంకరణతో ఆలయ ప్రాంగణమంతా కాంతివంతంగా మారింది. మహిళలు, కమిటీ సభ్యులంతా కలిసి భజన కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ఆరంభించారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆకాశ దీపోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆకాశ దీపోత్స వం కార్యక్రమాన్ని సోమ వారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ అర్చకులు భిన్నాన్ని నరసింహాచారి ఆలయం లో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు నిర్వ హించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ఈ ఆకాశ దీపోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమంలో పాలుపంచు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, చిట్యాల పద్మ , ఈవో యం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవారి కళ్యాణం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణం లోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో శ్రీవారి కళ్యాణ మహో త్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేపట్టారు. శ్రీవారి కల్యాణోత్స వంలో మాజీ శాసనసభ్యులు విద్యాసాగర్ రావు, సతీమణి సరోజమ్మ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ నరేష్, కార్యవర్గ సభ్యులతో పాటు భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## క్రమశిక్షణ, పట్టుదల విజయాలకు సోపానం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో సైబర్ నేరాలు, మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు సాధించవచ్చని విద్యార్థినులకు సూచించారు. ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా పరిశీలించి తెలుసుకోవడం అలవర్చు కోవాలని, ఉన్నత విద్యలో గురువుల మార్గదర్శకత్వం ఎంతో అవసరమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మన భద్రత మన చేతిలోనే ఉంటుందని అన్నారు. సమాజంలో మనల్ని ప్రభావితం చేసే అనేక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంగా మాత విగ్రహ ప్రతిష్టాపన వేడుకల్లో డా.రఘు



**మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త :** మెట్ పల్లి గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద చెరువు కట్ట వద్ద జరిగిన గంగమ్మ తల్లి దేవాలయ ప్రతిష్టాపన ఉత్స వ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వైద్యులు చిట్నేని రఘుతో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఉత్స వ వేడుకల్లో భాగంగా గంగమ్మ తల్లికి బీజేపీ రాష్ట్ర నాయకులు వైద్యులు చిట్నేని రఘు పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. కులవృత్తినే నమ్ముకొని ఎంతోమంది గంగపుత్రులు జీవనం సాగిస్తున్నారని, కష్టాన్ని నమ్ముకొని బ్రతికే ప్రతీ ఒక్క గంగపుత్రునిపై అమ్మవారి కృప ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా అమ్మవారి చల్లని చూపుతో కోరుట్ల నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, గంగపుత్ర గుండ్ల సంఘ నాయకులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం, నాగార్జునసాగర్ యాత్రకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు

### మెట్ పల్లి డిపో మేనేజర్ దేవరాజ్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి నుండి శ్రీశైలం, నాగార్జునసాగర్ యాత్ర దర్శనం నిమిత్తం ప్రత్యేక టూర్ ప్యాకేజీ కొరకు సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్లు మెట్ పల్లి డిపో మేనేజర్ దేవరాజ్ సోమవారం తెలిపారు. ఈ ప్రత్యేక సర్వీస్ బస్సు ఈనెల 8న ఉదయం 6 గంటలకు మెట్ పల్లి బస్ స్టేషన్ నుండి బయలుదేరి శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనం అనంతరం నాగార్జునసాగర్ డ్యాం సందర్శన అనంతరం తిరిగి ఈనెల 9వ తేదీన రాత్రికి మెట్ పల్లి చేరుకుంటుందని తెలిపారు. ఇట్టి యాత్రకు ఒక్కొక్కరికి చార్జీ రూ.2300 ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు సీటు రిజర్వు కోసం.9959225927, 9948941541 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

## శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానం లో మహాదేవునికి అభిషేకాలు

### శ్రీ ఉమామహేశ్వర వ్రత మహోత్సవ పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయంలో గత రెండు రోజులుగా అంగరంగ వైభ శ్రీ అన్నపూర్ణాదేవి శ్రీ నందీ ధ్వజస్తంభ పున ప్రతిష్ట, రాత్రి కార్తీక దీపోత్సవం, త్రయాహ్నిక 108 జంటలచే లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. సోమవారంతో ముగియడంతో మహాదేవునికి ప్రత్యేక అభిషేకాలు అన్న పూజా



కార్యక్రమాన్ని నిర్వహించి మంగళ హారతులను సమర్పించారు. అనంతరంసామూహిక శ్రీ ఉమామహేశ్వర వ్రత మహోత్సవ పూజా కార్యక్రమంలో విశేష సంఖ్యలో భార్యాభర్తలు పాల్గొని భక్తిశ్రద్ధలతో శ్రీ ఉమామహేశ్వర వ్రతాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు శ్రీమన్ నందు వేణుగోపాల చారి కౌశిక పర్యవేక్షణలో నిర్వహించారు. వచ్చిన అతిథులందరికీ అన్న ప్రసాదం అందించారు. ఎంతో వైభవంగా మూడు రోజులపాటు జరిగిన కార్యక్రమాలు నేటి సోమవారంతో ముగిశాయి ఈనాటి కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుంటి జగదీశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు అనువంశీయ ధర్మకర్తలు నరేందుల అమర్, పల్లెర్ల శంకర్రావు , కొత్తపెల్లి శ్రీనివాస్ వూటూరి శ్రీలత లక్ష్మీ ్మనరసింహారావు వూటూరి భాస్కర్, ప్రసాద్ , వేణుగోపాల్ , భక్తులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయంతోనే రైతులకు భరోసా

### ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### తహసీల్దార్ కిరణ్ కుమార్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రోజున తహసీల్దార్ కిరణ్‌కుమార్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్ ఇంచార్జిలు, సెర్ప్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు పనులను మరింత వేగవంతం చేయాలని ఆయన సూచించారు. రైతుల నుండి వచ్చే వరిధాన్యాన్ని ముందుగా క్లీన్ చేసి, తేమ శాతం పరీక్షి ంచి తూకం వేసి మిల్లులకు తరలించాలని తహసీల్దార్ ఆదేశించారు. రైతుల సమన్వయంతో కొనుగోలు పనులు నిరాటంకంగా సాగాలన్నారు. అన్ని సెంటర్లలో హమాలీలు సిద్ధంగా ఉన్నందున వారిని సమర్థంగా వినియోగించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎపిఎం మల్లేశం, ఆర్ఐలు కరుణాకర్, రాజారామ్, సీసీలు శ్రీనివాస్, వీరకుమార్, మరియా, కమలకుమారి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## ఇస్రో ప్రయోగించిన సీఎంఎస్ 3 ఉపగ్రహాన్న విజయవంతం

### సంబరాలు జరుపుకున్న భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



అత్యంత బరువైన ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు"ఇస్రో సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక తహసిల్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ చిత్రపటానికి పాలాభిషేకం , స్వీట్లు పంపిణీ చేసి దిలీళీ3 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు భారత్ సురక్ష సమితి నాయకులు అభినందనలు తెలియజేశారు.మొట్టమొదటిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన అత్యంత బరువైన సీఎంఎస్ 3 ఉపగ్రహాన్ని భరత భూమి పైనుంచి ప్రయోగించడం ఇది మొదటిసారి అని భారతదేశం సాధించిన గొప్ప ఘనత అని అన్నారు. 2013లో ప్రయోగించిన జి ఎస్ ఏ టి7 స్థానంలో దీన్ని ప్రయోగించారని ఇది భారత భూభాగంతో పాటు సముద్ర తీర ప్రాంతంలో అన్నివేళలా సేవలు అందిస్తుందని ముఖ్యంగా ఇది మన నౌకాదళానికి తగిన సమాచారాన్ని అందిస్తుందని పేర్కొన్నారు .ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న సాంకేతిక ప్రగతికి ఇది నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి కాశీనాథం కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్ పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్ వేముల దేవరాజం నరేందుల శ్రీనివాస్ గాదాసు భూమన్న సిరిపురం గంగారం చిలుక రాజన్న తునికి అంజన్న మాజీ కౌన్సిలర్ బండారు మల్లికార్జున్ భోగ దేవన్న తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షానికి నష్టపోయిన పంట ను పరిశీలించిన అధికారులు

### పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందజేస్తాం

### తహసీల్దార్ వాహిదోద్దీన్

సారంగాపూర్ ప్రభాత వార్త:



అకాల వర్షానికి నష్టపోయిన పంట, రైతు వివరాలు పై అధికారుల కు ప్రభుత్వానికి అందజేస్తామని మండల తహసీల్దార్ వాహిదోద్దీన్ అన్నారు సోమవారం బట్టపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం అకాలంగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను మండల వ్యవసాయ అధికారి ప్రదీప్, మండల తహసిల్దార్ వాహిదోద్దీన్ లు క్షేత్రస్థాయిలో పంట నష్టాలను పరిశీలించారు అధికారులు మాట్లాడుతూ గ్రామ రైతులతో మాట్లాడి అట్టి నివేదికను ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలియజేశారు. బట్టపెల్లి పోతారం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు అక్కడ ఉన్న రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఫ్యాక్స్ సిబ్బందికి సూచన చేశారు మండల గిర్ధవార్ వెంకటేష్, ఏఈ వో వెంకటేష్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ఆన్‌లైన్ వ్యాపార మోసాలలో ఇద్దరు నిందితుల అరెస్ట్

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ వ్యాపార మోసాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకొని నిందితులను రిమాండ్కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారుజగిత్యాల టౌన్ మార్కండేయ వీధి కి చెందిన ఎక్కల దేవి కృష్ణ 43 ఇటీవల ఆన్‌లైన్ ద్వారా వ్యాపార లావాదేవీలలో మోసపోయినట్లు జగిత్యాల పట్టణ పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు విచారణ లో భాగంగా నిర్మల్ టౌన్ కు చెందిన పస్పూల శ్రీధర్ 43 ఏ వన్ కొత్వాక్ క్రిష్ణ 43 ఏ టు నిందితులను అరెస్టు చేయడం జరిగింది నిందితులు సిమెంట్ ఇల్లుకు సంబంధించిన ఐరన్ ఇతర సామాన్లు మా దగ్గర ఉన్నాయని గూగుల్ క్రోమ్ ద్వార అడ్రస్సు లు వెతికి పెద్ద పెద్ద షాపుల దగ్గర ఆర్డర్ చేసి చిన్న షాపులకు పంపిస్తూ చిన్న షాప్ ల దగ్గర నుండి డబ్బులు పర్సనల్ ఫోన్ నెంబర్లకు అకౌంటు ల కు ఫోన్ పే చేయించుకుంటూ ఏపీ తెలంగాణలోని పలు షాపులలో మోసం చేసి దాదాపు 12,64,000 రూపాయలు మోసగించి జగిత్యాల లోని ఆర్డిఓ చౌరస్తా వద్ద గల అమూల్య ఆన్లైన్ సెంటర్లో పై విధంగా మోసగించిన డబ్బులను ఆన్లైన్ సెంటర్ యజమానికి పంపించి తీసుకోగా వెంటనే ఫిర్యాదుదారుడి అకౌంట్ ఫ్రీజ్ కావడంతో ఫిర్యాదుదారుడి ఇచ్చిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులు ఇద్దరు చేసిన మోసాలను విచారించి విచారణ వీరిపై గతంలో కూడా పలు చోట్ల దాదాపు 15 కేసు ల కు పైగా నమోదవడం జరిగింది , సోమవారం రోజున జగిత్యాల కొత్త బస్టాండ్ ఏరియాలో టీఎస్ 18టి 7507 కారులో వస్తుండగా వారిని పట్టుకుని వారి వద్దనుండి 2 మొబైల్ ఫోన్లు,డెబిట్ !! క్రెడిట్ కార్డులు,క్యాష్ బిల్ బుక్స్,కోటేషన్ బుక్, మారుతి డిజైర్ స్వాధీనం చేసుకొని విచారణ అనంతరం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు నిందితులను పట్టుకోవడం లో కృషి చేసిన సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ ,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,సైబర్ క్రైమ్ ఎస్. ఐ కృష్ణ సిబ్బంది ని జిల్లా ఎస్పి అభినదించారు.

## శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో జిల్లా న్యాయమూర్తి రత్నప్రభ ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శ్రీగుట్ట రాజేశుని సన్నిధిలో మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక ప్రతిష్ట పూజ కార్యక్రమాలు నిర్వహించగా సోమవారం జగిత్యాల జిల్లా న్యాయమూర్తులు రత్నప్రభ, నారాయణ, మల్లికార్జున్ శర్మ, శ్రీనిజ, నీరజ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వీరికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభతో స్వాగతం పలికి అనంతరం న్యాయమూర్తులు మహాదేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాలను అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గుంటి జగదీశ్వర్, ఊటూరి నాగభూషణం, పల్లెర్ల శంకర్రావు, నరేందుల అమర్, కొత్తపల్లి శ్రీనివాస్,ఊటూరి లక్ష్మీ ్మనరసింహారావు, ఊటూరి భాస్కర్,ఉటూరి హరీష్, హరిత, ఉటూరి శ్రీనాథ్, తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ ప్రచారంలో మంత్రి లక్ష్మణ్ కుమార్,

## మున్సిపల్ మాజీ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఎల్లారెడ్డి గూడ లో జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ఎన్నికల ప్రచారం లో భాగంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ప్రచారంలో హాజరైన జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ , సోమాజిగూడ కార్పరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్, పైల్వాన్ శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, వెంకట్, మనోజ్, కుమార్, రోజా, గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్, స్థానిక నాయకులతో కలిసి ఎల్లారెడ్డి గూడ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# మండల వనరుల కేంద్రంలో యుడైస్ పై శిక్షణ

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త :



మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు యుడైస్ పైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన యుడైస్ పోర్టల్ లో విద్యార్థుల సంఖ్య వివరాలు, పాఠశాల సంబంధించిన కచ్చితత్వంతో మౌలిక వసతుల వివరాలను నమోదు చేయగలరని సూచించారు. దీని ద్వారానే పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కానీ గ్రాంట్స్ కానీ రావడం జరుగుతుంది అని తెలిపారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే కార్యక్రమాలు అయినటువంటి ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ ఐ పి కార్యక్రమాలను కూడా విజయవంతంగా అమలు చేయగలరని సూచించారు. ఇందులో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఐఎస్ కోఆర్డినేటర్ సిఆర్పీలు పాల్గొన్నారు.

## వైభవంగా గంగా మాత విగ్రహ ప్రతిష్టాపన

ప్రతిష్టాపన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల



**మెట్ పల్లి కల్లరల్, ప్రభాతవార్త :** మెట్ పల్లి పట్టణ ప్రాంతంలోని పెద్ద చెరువు వద్ద గంగా మాత ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. గంగా మాత వేడుకల్లో భాగంగా సోమవారం గంగా మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం హోమము, యంత్ర ప్రతిష్ట , విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన బలిహరణ, పూర్ణాహుతి, కుంబాభిషేకం, మంత్రపుష్పర్చన, గంగా మాత కళ్యాణంను అర్చకులు వేదమంత్రోత్స వాలతో వైభవంగా జరిపారు. గంగామాతకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి బోనం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పద్రే శంకర్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్, బెస్త సంఘం అధ్యక్షులు మాన్కాల చిన్నయ్య, ఆర్మూర్ రాజేష్, కుడుముల సాయన్న, మాన్కాల పోచయ్య, ఆర్మూర్ రంజిత్, మాన్కాల గంగాధర్, పాల శంకర్, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు.మండలంలోని వెల్లుల్ల,పాట మీది తండా గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సోమవారం ప్రారంభించారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని,ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకుఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, నాయకులు మారు మురళి, నారాయణరెడ్డి, జరుపుల గోవింద్, జరుపుల రవి పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్మెంట్‌ను విడుదల చేయాలని జ్ఞానోదయ కాలేజీ విద్యార్థుల నిరసన

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:

మెట్పల్లి ఆర్డీవో కార్యాలయం ముందు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యార్థులు, లెక్చరర్ లు ఆందోళన నిర్వహించారు. పట్టణం లోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ఆందోళన బాట పట్టారు. కళాశాల నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వ హించారు. కార్యాలయం ముందు విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ ఇల్లందుల శ్రీనివాస్ మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా స్కాలర్షిప్ రాకపోవడం వల్ల పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువును




మధ్యలోనే ఆపేస్తున్నారు, కాబట్టి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందించి ప్రభుత్వానికి పంపించాలని కోరారు . ఈ నిరసన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వెంకట కుమార్, మరియు వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపకులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని పెద్దమ్మ ఆలయం వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆదేశాలతో రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి ఆకుల హన్మాండ్లు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో పార్టీలో చేరికలు నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మాండ్లు మాట్లాడుతూ... తెలంగాణ రాజ్యాధికార పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా నియోజకవర్గ, మండలాల,గ్రామాల ప్రాతిపదికన కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అశేష జనవాహిని తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నినదించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో కలుపుకొని రాజ్యాధికారం సాధించే దిశ నిర్దేశం చేసిన మల్లన్నతో నడవడానికి ముందుకోస్తున్నాందుకు సంతోషం వ్యక్తం చేశారు. పెద్దమ్మ తల్లి సాక్షిగా పార్టీలో చేరి సేవలు అందించడానికి ముందుకొస్తున్నందుకు ధన్యవాదాలు చెప్పారు. నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులుగా ఆకుల అంజయ్య, పట్టణ యూత్ విభాగం అధ్యక్షులుగా మారంపెల్లి మధులను నియమిస్తున్నట్లు ఆకుల హన్మాండ్లు తెలిపారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్నకు, రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ ఆకుల హన్మాండ్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నమని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని, తీన్మార్ మల్లన్నను ముఖ్య మంత్రిగా చూడడమే తమ ధ్యేయంగా పార్టీలో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు జోరిగే రజిత శ్రీనివాస్, మైనారిటీ మండల అధ్యక్షులు అహ్మద్ పాషా, లోలపు సురేష్,గడ్డమీది భూమయ్య, కోల కృష్ణంరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## డయాబెటిక్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు




**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డయాబెటిక్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ డిపో ఎదురుగా ఏర్పాటుచేసిన డయాబెటిక్ క్యాంపును క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో 30 రోజుల పాటు డయాబెటిక్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఈ క్యాంపును పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి క్యాంపును మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సెక్రెటరీ జైపాల్ రెడ్డి, క్యాషియర్ చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు, మర్రి భాస్కర్, ఆల్ రౌండర్ గంగాధర్, ఆర్.ఎం.పి మారుతి, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారి రాజ్ కుమార్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




నిబంధనల మేరకే ఎరువులు విక్రయించాలని వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ అన్నారు, ఇబ్రహీంపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తనిఖీ నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్, ఈపాస్ లో ఎరువుల అమ్మకాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలలో నిబంధనలు తప్పకుండా పాటించాలి అని సూచించారు. ఎరువుల అమ్మకాలు తప్పనిసరిగా ఈపాస్ ద్వారా చేపట్టాలి అని తెలిపారు. అమ్మకాలకి సంబంధించిన రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటెయిన్ చేయాలి అని లేనిచో ఫర్టిలైజర్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకి అవసరం మేరకే యూరియా విక్రయించాలని అధిక మొత్తంలో కొందరికే ఇవ్వరాదని తెలిపారు. అలాగే రైతులు కూడా అవసరం మేరకే యూరియా కొనుగోలు చేసి కృత్రిమ కొరత సృష్టించకుండ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటి చైర్మన్ బద్దం గోపి, వైస్ చైర్మన్ పవన్, సీఈవో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర స్వామి గారి సేవలు మరువలేనివి

టీ జి యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సునావత్ రాజు .

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (న్యూ) మెట్పల్లి పాఠశాల లో పనిచేస్తున్న వింజమూరి శ్రీధర స్వామి స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు సోమవారం ఉద్యోగ రీత్యా పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వారికి తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి జి యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సునావత్ రాజు సన్మానించారు. వారు మాట్లాడుతూ శ్రీధర స్వామి సేవలను కొనియాడుతూ వారిని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సునావత్ రాజు, ప్రధానోపాధ్యాయులు నర్స య్య, మండల విద్యాధికారి చంద్రశేఖర్, సి పి యస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నల్ల పురుషోత్తం, మోడల్ స్కూల్ యూని యన్ బాధ్యులు ఆకుతోట నరేష్ , బెజ్జరపు వెంకట రమణ వివిధ పాఠశాల ల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐకెపి వరి దాన్యం కొనుగోలు కేంద్రంలో వేల రూపాయల స్వాహా

ప్రభాతవార్త: ఇల్లంతకుంట

ఆరు గాలం కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వ మద్దతు లభిస్తుందని ఆశపడ్డ రైతు అడుగడుగునా మోస పోవడం జరుగుతుంది.అన్నదాతకు ఆసరాగా ఉండేందుకై,దళారుల మోసానికి రైతులు గురి కావద్దనే సంకల్పంతో రైతన్న సంక్షేమాన్ని కోరి తెలంగాణ ప్రభుత్వం వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబిస్తే నిర్వాహకులు దళారులను తలపిస్తున్నారు.వరి దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం ఐకేపీ యాజమాన్యానికి అప్పగించింది.పారదర్శకంగా బాధ్యతను నిర్వహించి రైతులకు సహకరించాల్సిన కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిర్లక్యం, అధికారుల పర్యవేక్షణ కొరవడి రైతుల దాన్యం తూకంలో గోల్ మాల్ చేస్తూ అందినకాడికి దోచుకుంటూ పంచుకుంటున్నారు.గత సీజన్ లో నిర్వాహకులు రైతుల కళ్లుగప్పి దాన్యాన్ని తూకం వేయాల్సిన దాని కంటే ఎక్కువ తూకం వేసి మిల్లుకు పంపిస్తు 67 వేల రూపాయలు గోల్ మాల్ చేసిన సంఘటన మండలంలోని రేపాక గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది.ఇల్లంతకుంట ఐకెపి ఆధ్వర్యంలో 24 వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వాహకులు నడిపిస్తున్నారు.రేపాక గ్రామంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణ బాధ్యతను కూడా ఐ కెపి వాళ్ళు తీసుకోవడం జరిగింది. అందుకు రేపాక గ్రామంలోని రాజశ్రీ మహిళా గ్రామైక్య సంఘం సభ్యులు నిర్వహణ చేపట్టారు.ఐకెపి కమిటి సభ్యులు తీవ్రంగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ 67వేల రూపాయల గోల్ మాల్ బయట పడడంతో రైతులు అవాక్కయ్యారు.పారదర్శకంగా బాధ్యత నిర్వర్తించాల్సిన నిర్వాహకులు తూకంలో మోసం చేసి 67వేల రూపాయలు గోల్ మాల్ చేయడంపై రైతులు ఆగ్రహానికి గురి అయ్యారు.వెంటనే ఐకెపి అధికారులు



రావాలని డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న ఏ పి ఎం లతా మంగేశ్వరి,సిసి రాజేశ్వరి చేరుకున్న కూడా నిర్వాహకుల వాగ్వివాదం మాత్రం అలానే కొనసాగినట్లు సమాచారం.67వేల గోల్ మాల్ జరగడంతో స్పందించిన ఐకెపి అధికారులు ఎపి ఎం లతా మంగేశ్వరి ఆదివారం ఉదయం రేపాక వరి దాన్యం. కొనుగోలు కేంద్రం సందర్శించి రైతులతో మాట్లాడి నూతన కమిటిని నియమించినట్లు రైతులు పేర్కొన్నారు.67 వేల కుంభకోణం వాస్తవమే అని గత నిర్వహణ కమిటీ సభ్యులు ఒప్పుకోవడం అందరిని షాక్ కు గురి చేసింది.గత రబీ సీజన్ లో రైతుల దాన్యం తూకం వేయాల్సిన దానికంటే 300 గ్రాములు ఎక్కువ తూకం వేశామని ఆలా చేసిన దాన్యం డబ్బులే 67వేల రూపాయలు నిర్వాహకులు చెప్పడం ఆశ్చర్యానికి గురి చేసినట్లు రైతులు వాపోయారు.కష్టపడి పండించిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర పక్కకు పెడితే నిర్వాహలు దళారులుగా మారారని, ఆయా గ్రామాల రైతులు వాపోతూ గ్రామాల్లో నిర్వాహకుల కంటే దళారులే నయం అని,అవినీతికి పాల్పడ్డ వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.రికవరీ చేయిస్తాం67 వేల రూపాయల గోల్ మాల్ కు పాల్పడ్డ నిర్వాహకుల నుండి డబ్బు రికవరీ చేసి వారిపై చర్యలు తీసుకుంటామని ఏ పి ఎం లతా మంగేశ్వరి సోమవారం తెలిపారు.




## బోర్ కు భూమి పూజ

తంగళ్లపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నూతన బోరు వేసేందుకు నిధులు మంజూరు చేశారు.మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి బోరు కు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ఎక్కడ నీటి ఎద్దడి ఉన్న కేంద్ర మంత్రి నిధులతో అక్కడ నూతన బోరు లు వేసి ప్రజల నీటి అవసరాలు తీరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు,ప్రధాన కార్యదర్శి రాజు,సందీప్,నాయకులు ముత్యం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేడినీళ్లు పడి కుక్ కు తీవ్ర గాయాలు

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం మరిమడ్ల ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ కుక్ మాడావత్ బాలు వంట చేస్తుండగా వేడి నీళ్ల కాళ్ళ మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శనివారం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల ఏకలవ్య పాఠశాలలో గత 15 ఏళ్లుగా బాలు కుక్ గా పనిచేస్తున్నాడు. అక్కడ నుండి ప్రిన్సిపల్ గత పది రోజుల క్రితం బాలు ను మరిమడ్ల ఏకలవ్య పాఠశాలకు షిఫ్టింగ్ చేశాడు. ఈ క్రమంలో ఈనెల 1 న మధ్యాహ్నం అన్నం వండుతుండగా వేడి నీళ్లు రెండు కాళ్ళ మీద పడడంతో కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే వైద్య సిబ్బంది మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని పీహెచ్సీ కి తరలించి ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యానికి ఏరియా ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. బాలు రెండు కాళ్లకు తీవ్ర గాయాలై మెరుగైన వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదని బాధితుడు వాపోయాడు.

## ఈ నెల 5న వేములవాడలో దీపారాధన

వేములవాడ, ప్రభాతవార్త:

కార్తీక పౌర్ణమి సందర్భంగా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 5న బుధవారం సాయంత్రం దీపారాధన చేపట్టనున్నట్లు భీమేశ్వర స్వామి ఆలయం, భీమేశ్వర్ సదన్ పరిసర ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతున్ని ఆశీస్సులు పొందాలని కోరారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో చట్టం చేయాలి

బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు బందెల అశోక్

రామన్నపేట, నవంబరు 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, అలాగే విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి రక్షణ కల్పించాలని 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు బందెల అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కల్పించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లాల్ బహుదూర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పోషపోయిన మల్లేష్ యాదవ్, నల్ల నరేందర్లు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20,000 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించినా ఇంతవరకు ఖర్చు చేయలేదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడి మల్లేష్, అనంత చారి, మాజీ సర్పంచ్ సుదర్శన్ నేత, జినుక గోవర్ధన్, సైదులు యాదవ్, శివరాత్రి సమ్మయ్య, భగవంత, దశరథ చారి, సైదులు యాదవ్, జంగిలి మల్లేష్ యాదవ్ ,అంజయ్య, బొడ్డు అశోక్, నకిరేకంటి స్వామి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేయాలి

వేములవాడ, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజురియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసి పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేసేందుకు కృషి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజురియంబర్స్ మెంట్స్, స్కాలర్‌షిప్స్ గత ఆరేళ్ల నుంచి ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారని అన్నారు. మరో పక్క ప్రైవేట్ యాజమాన్యాలు కూడా వారి ఇబ్బందులు రిత్యా సమ్మెలోకి వెళ్లాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చించి ఫీజురియంబర్స్ మెంట్, సాలర్క్‌షిప్స్ విడుదల చేసేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి శివ, భరత్, సాయి తదితరులున్నారు.

## రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని జేసీ కి వినతిపత్రం అందజేత

యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం నుండి వివిధ మండలాలకు వెళ్లే రహదారులు గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.సోమవారం అదనపు కలెక్టర్ భాస్కరరావు వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ భువనగిరి నుంచిరామన్నపేటకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి వర్షాకాలం, రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారన్నా రు. ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు, అంగవైకల్యానికి గురైన ఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. భువనగిరి,రామ న్నపేట,చిట్యాల, నల్లగొండ వెళ్లే రోడ్డు మార్గంలో భారీ వాహనాల రాకపోకలు సర్వసాధారణమని, అలాంటి రహదారులు గుంతలతో నిండిపోవడం ప్రజల భద్రతకు పెద్ద ముప్పుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భువనగిరి నుంచి జగదేవపూర్ వెళ్లే ప్రధాన రహదారి కూడా తీవ్రంగా దెబ్బతిన్నదని, దీనిపై అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకుండా నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దయ్యాల మల్లేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ పెంచాలని తాసిల్దార్ కు వినతి

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును,కామరెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని తంగళ్ళపల్లి మండల తాసిల్దార్ కు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు అమలుపరచలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, కోడం రమేష్, తేంబరవేణి వేణు, ముంద్రాయి దేవేందర్, గొల్లపల్లి మచ్చేందర్, అలకుంట దుర్గయ్య, సిహెచ్ భాస్కర్, వోల్లపు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

భువనగిరి రూరల్ నవంబర్ 3 ప్రభాతవార్త :

బిజెపి మండల శాఖ అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం నరసయ్య లు సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యం తరలించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యం నేలపాలై ఆర్థికంగా నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు..ఐకెపి సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు 30వేల చొప్పున నష్టపరిహారం రైతుల అకౌంట్లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,పడమటి జగన్మోహన్ రెడ్డి,చంద మహేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బూరి సురేష్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, మట్ట ఆంజనేయులు గౌడ్, కొత్తపెల్లి చంద్రశేఖర్, భువనగిరి సిద్దు గౌడ్, బబ్బూరి శంకర్ గౌడ్,బూత్ అధ్యక్షులు ఎలకొండ రాజశేఖర్ రెడ్డి, రత్నపురం శ్రీకాంత్, సీనియర్ మండల నాయకులు, వల్లపు సతీష్, ఎలకొండ సుధాకర్ రెడ్డి,వల్లపు సురేష్, రసాల పుల్లయ్య తదితరులు పాలుగోన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**అర్జీదారుల సమస్యలపై వినతులు స్వీకరించిన మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 46**




జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను మెట్పల్లి కోరుట్ల ఆర్డిఓ లు అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా కోరుట్ల మెట్పల్లి ఆర్డీవో లు మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంల జిల్లా అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోండుగూడెం గ్రామపంచాయతీలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు పశువుల టీకల గురించి అవగాహన కల్పించి నాలుగు నెలలు దాటిన మొత్తం150 ఎడ్లు. ఆవులు. దూడలకు ఉచితంగా టీకాలు వేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పశువుల వైద్యులు సునీల్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహించవద్దని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తగిన సమయంలో వైద్య సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గణేష్, అరుణ్ కుమార్. సతీష్, మరియు పుర్క రాంచేందర్ పెంద్రం రాకేష్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## యాదవులకు ప్రాధాన్యత దక్కించుకునే పోరాడతాం

**జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్**

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న కులాల్లో రెండవ స్థానంలో ఉన్న యాదవులను ప్రభుత్వాలు, పార్టీలు గుర్తించి సమాన హక్కులు అవకాశాలు, ప్రాధాన్యత కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు జగిత్యాల మండలం రూరల్ లక్షి ్మ పూర్ గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనలో నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు, మోతుకు మహేష్ యాదవ్, ఎక్కల్ దేవి మధు యాదవ్, జుర్రు శ్రీనివాస్ యాదవ్, లాలీ చావుల రాం చరణ్ యాదవ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం, న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు అనంతరం లక్షి ్మ పూర్ గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 60మంది సభ్యత్వం తీసుకోగ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులు అందించారు ఈ కార్యక్రమంలో లక్షి ్మ పూర్ గ్రామ యాదవ సంఘ పెద్దమనుషులు అత్తిని లింగన్న యాదవ్, కేతవేణి వెంకన్న అత్తిని మల్లేష్, సెకుట భుమయ్య, ఆధరవేణి రామన్న, ఎక్కల్ దేవి మోహన్, కుంటయ్యా, గంగరాజాం, మానుక రమణ, రామక్క, జల, ఈరవ్వ, మోహినవ్వ తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్ ల మీదున్న శ్రద్ధ, కర్షకుల పై లేదు

**జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తక్కళ్లపల్లి లో ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రోజున జెడ్పి తొలి ఛైర్ పర్సన్ వసంత సురేష్ సందర్శించారు వరి కొనుగోలు కేంద్రాలు పేరుకే ప్రారంభించడం జరిగిందని అరుగాలం శ్రమించి పండించిన పంట మొలకలు వచ్చిన కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోవడం విచారకరమని ధ్వజమెత్తారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు వ్యతిరేక పార్టీ అని రైతులకు సరిగా రుణమాఫీ చెయ్యకుండా రైతు బంధు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తూ ఇస్తామన్న బోనస్ సైతం ఇప్పటికి రైతులకు అందించలేదన్నారు రైతు గోసను ప్రభుత్వం ప్రభుత్వానికి అధికారులకు వివరించేందుకే కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన సందర్శిస్తామని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలనిప్రజల కడుపు నింపే రైతుల కడుపు కొట్టకుండా వాళ్ళకైనా అండగా నిలవాలని కోరారు, ప్రారంభించిన కొనుగోలు కేంద్రల్లో కొనుగోళ్లు తక్షణమే ప్రారంభించాలని ప్రారంభం కానీ చోట ప్రారంభమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ జక్కుల తిరుపతి నాయకులు లింగన్న బద్ధం రాజేశ్వర్ రెడ్డి సాగర్ మల్లేష్ నల్లాల శంకర్ దాసరి నాగేష్ గౌడ్ రాజాకొమురయ్య రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో సోమవారం రోజున తెల్ల జాతి 33 పశువులకు 308గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ డైరెక్టర్ మహిళా శిశు సంక్షేమ జిల్లా అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ హాజరయ్యారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ ్మతి సూక్ష్మ ్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో కల్లెడ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసుపావని పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ రాజు అనిత వెంకటమ్మ గంగయ్య రాములు మంద అధ్యక్షులు మేళ్ల చిన్న రాజం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల వార్త**

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష ్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## పంట పొలాల క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన వ్యవసాయ అధికారులు

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని పలు గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఇటీవల మొంథా తుఫాను ప్రభావంతో మండలంలో చర్లపల్లి, కమ్మునూరు, తుంగుర్, కోల్వాయి, నేదునూరు గ్రామాలలో పంట నష్టం జరిగిన పొలాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంట నష్టం మరియు రైతుల వివరాలు సేకరించినట్టు మండ వ్యవసాయ అధికారి తెలిపారు. పంట నష్టం అంచనాలు రైతుల ద్వారా సేకరించిన వివరాలను జిల్లా అదికారులకు నివేదిక పంపించినట్టు మండల వ్యవసాయ అధికారులు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి ఏ. ఈ. ఓ లు అయ్యోరి వినోద్, వడ్లూరి శిరీష మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

## సీపీ. గౌష్ ఆలం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*



మహిళలు, యువతులు, బాలికల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆకతాయిలు లేదా ఇతర వేధింపుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఏ మాత్రం భయం లేకుండా పోలీసులను సంప్రదించాలని సీపీ గౌష్ ఆలం స్పష్టం చేశారు.జిల్లాలో మహిళల భద్రత కోసం షీటీమ్స్ తో పాటు యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు నిరంతరం పనిచేస్తున్నాయని సీపీ ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.విద్యార్థినులు , మహిళలు ఎవరైనా అన్యాయానికి గురైనప్పుడు భయపడకుండా, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కళాశాలలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, పని చేసే ప్రదేశాలలో వేధింపులు ఎదురైనా బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే షీ టీమ్ పోలీసులను ఆశ్రయించాలని, వారికి సత్వర న్యాయం చేకూరుస్తామని పేర్కొన్నారు.ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల వినియోగంలో మహిళలు తప్పనిసరిగా వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వేదింపులకు గురైన వారునేరుగా పోలీసులను సంప్రదించలేని వారు తమ వివరాలు గోప్యంగా ఉంచబడేలా డయల్ 100 కు లేదా 8712670759 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించవచ్చు. ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు భద్రత కోసం (టి సేఫ్ యాప్ )ను తప్పక వినియోగించుకోవాలని సూచించారు. అమ్మాయిలను ఎలాంటి ఇబ్బందికి గురి చేసినా కఠిన చర్యలు తప్పవని సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు.

# కరీంనగర్ వార్త

## రాష్ట్రస్థాయి క్రీడాలకు వరుణ్ తేజ్ ఎంపిక..

### విద్యార్థిని అభినందించిన ఎంఈఓ మధుసూదనాచారి

*మానకొండూర్, ప్రభాతవార్త:*



మానకొండూర్ మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి రావుల వరుణ్ తేజ్ అండర్ 14 విభాగంలో సేపక్ టక్రా రాష్ట్రస్థాయి క్రీడాలకు ఎంపికైనట్లు సోమవారం తెలిపారు. హుజరాబాద్ లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఎ (స్కూల్ గేమ్ ఫెడరేషన్ ) ఉమ్మడి జిల్లా స్థాయి జరిగిన క్రీడా పోటీలలో అండర్ 14 విభాగం "సెపక్ టక్రా " క్రీడాలో లో దేవంపల్లి గురుకుల విద్యార్థి రావుల వరుణ్ తేజ్ క్రీడాల్లో ప్రతిభను కనబరిచి కరీంనగర్ జిల్లా తరుపున రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మధు సూదనాచారి, పాఠశాల ప్రిన్సిపల్ జగన్నాథం విద్యార్థి వరుణ్ తేజ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి..

*లింగాపూర్ దళితులు పోలీసులకు ఫిర్యాదు.*



మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలోని బస్టాండ్ చౌరస్తాలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కు ఉన్న కంటి అద్దాలను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సోమవారం గ్రామ దళిత నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ దళిత నాయకులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కంటి అద్దాలను ధ్వంసం చేసిన దుండగులను పోలీసులు తక్షణమే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేవత నాయకులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెచ్‌ఎం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి..

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మానకొండూర్ గ్రామానికి చెందిన నూనె రాజేశం విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు ఇటీవల మృతి చెందాడు. సోమవారం మృతి చెందిన నూనె రాజేశం కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు శంకర్, తాజుద్దీన్ , జేరిపోతుల సునీల్ ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు దారి మూసివేత....

### దారి మూసి పెన్సింగ్ వేసిన వైనం....

### విద్యార్థుల ఇబ్బందులు..

### మండల అధికారుల రంగ ప్రవేశంతో సమస్య పరిష్కారం..

*మానకొండూర్: ప్రభాతవార్త :*

మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(జడ్పీ జెడ్ పి హెచ్ ఎస్)కు వెళ్లే దారిని ఆదివారం గ్రామానికి చెందిన కొందరు మూసివేసి పెన్సింగ్ వేయడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడింది.పాఠశాలకు వెళ్లకుండా దారిని మూసివేసినట్లు అధికారులకు సమాచారం అందడంతో మానకొండూర్ తహసీల్దార్ కె.విజయ్ కుమార్,సీఐ బి.సంజీవ్,ఎంఈఓ మధుసూదన్ చారి సోమవారం గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చేరుకొని పాఠశాల దారికి అడ్డుగా వేసిన పెన్సింగ్ పరిశీలించారు.దారికి అడ్డుగా పెన్సింగ్ వేసిన వారితో మాట్లాడారు.దారి ఉన్న స్థలం మాకు చెందిన పట్టా భూమి అని పెన్సింగ్ వేసిన వారు అధికారులకు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలకు వెళ్లకుండా దారిని మూసివేయటం చట్ట విరుద్ధమని,ప్రభుత్వ పాఠశాలకు దారి లేకుండా పెన్సింగ్ వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు వారిని హెచ్చరించారు.పెన్సింగ్ వేసిన వారు ఎట్టకేలకు మరో వైపు నుంచి పెన్సింగ్ ను తొలగించి యంత్రాల తో దారిని చదును చేసి పాఠశాలకు దారిని ఏర్పాటు చేశారు.అధికారులు రంగ ప్రవేశం చేయడంతో దారి సమస్య పరిష్కారం అయింది.దారి సమస్య పరిష్కారం అవడంతో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు,గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాలకు దారి మూసి వేయటం వెనుక రాజకీయం ఉండి ఉంటుందని గ్రామస్తులు చర్చించుకోవటం కొసమెరుపు.





## లక్ష్మీరాజం ఆత్మహత్యకు కారణమైన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బండి శ్రీనివాస్

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

నగరంలోని రాఘవేంద్ర నగర్ కు చెందిన వడ్లకొండ లక్ష్మీరాజం ఆత్మహత్యకు కారణమైన కరీంనగర్ నగరపాలక సంస్థ ఏసిపి వేణు, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీ సయ్యద్ ఖాదర్ లను సస్పెండ్ చేయాలని కోరుతూ భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బండి శ్రీనివాస్ మాట్లాడుతూకరీంనగర్ నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు టౌన్ ప్లానింగ్ బిల్డింగు ఓవర్సీస్ సయ్యద్ ఖాదర్ ఇతరుల వేధింపులు కు గత నెల 25 రాఘవేంద్ర నగర్ కు చెందిన వడ్లకొండ లక్ష్మీరాజం ఆత్మహత్య చేసుకోవడం జరిగినదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీ సయ్యద్ ఖాదర్ , ఇతరుల వేధింపులకు మానసిక వేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఒక సూసైడ్ నోటు రాసి తన ప్యాకెట్ లో పెట్టుకోవడం జరిగినదని, ఈ విషయమై తన భర్త చావుకు కరీంనగర్ నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీ సయ్యద్ ఖాదర్లు మరియు ఇతరులు కారణమని, అతని భార్య వడ్లకొండ శారద ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు ఆధారంగా నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు కావడం జరిగినదని భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ తెలిపారు. వడ్లకొండ లక్ష్మీ రాజం చనిపోయి పది రోజులు గడిచినా అతని ఆత్మహత్యకు ప్రేరేపించిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు టౌన్ ప్లానింగ్ బిల్డింగు ఓవర్సీస్ సయ్యద్ ఖాదర్లను నగరపాలక సంస్థ కమిషనర్ సస్పెండ్ చర్యలు చేపట్టకపోవడంతో నగరపాలక సంస్థ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్నారని వారిని వెంటనే సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.



# రైతులకు మద్దతు ధర కల్పించాలి

**-- తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు**

కమలాపూర్, ప్రభాత వార్త: హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం కన్నూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ... రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. దళారుల మోసాల నుండి రైతులు తప్పించుకోవాలని ఆయన కోరారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినప్పటికి ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వీరమనేని భాస్కర్ రావు, నిర్వాహకులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న విద్యారంగా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో జరిగిన టిటియు సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని అన్నారు. ఉపాధ్యాయులు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నా, వారి హక్కులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పై సీరియస్‌గా స్పందించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలు, పిఆర్‌సి అమలు, పెండింగ్ బిల్లులు, రిటైర్డ్ ఉపాధ్యాయుల బెనిఫిట్స్ చెల్లింపులు వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల టిఎస్జిఎల్ఐ, జిపిఎఫ్, మెడికల్ బిల్లులు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని అన్నారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవనాలు, తాగునీటి సదుపాయాలు, బాత్ రూములు, డిజిటల్ క్లాస్‌రూమ్స్ వంటి మౌళిక వసతులు తగిన స్థాయిలో లేవని, విద్యా నాణ్యత పెంచాలంటే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు గంప చంద్ర శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల ఈశ్వరయ్య, నాయకులు దానంపల్లి శ్రీనివాస్, యం. రాజేందర్, తాళ్ళ తిరుపతి, రావుల రమేష్, పత్తెం శ్రీనివాస్, తిరుపతి, దేవోజు నాగరాజు, వేణు గోపాల్, పొద్దుటూరి కిషన్ రెడ్డి, రాజయ్య, సాదుల విజయ లత, జి. రాధిక, వి. స్వర్ణలత, దేవి, యస్. రాజేందర్, యం. సుధాకర్, గుజ్జ ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.



# హుజురాబాద్ లో ఉమ్మడి జిల్లా హాకీ క్రీడాకారుల ఎంపిక పోటీలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: ఉమ్మడి జిల్లా బాల, బాలికల అండర్ – 14, అండర్ – 17 హాకీ ఎంపిక పోటీలు సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగాయి. హాకీ ఎంపిక పోటీలను ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణు గోపాల్, హుజురాబాద్ హాకీ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాజేంద్ర ప్రసాద్, హుజురాబాద్ ఎంఈఓ బి. శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరి వేణు గోపాల్ మాట్లాడుతూ సుమారుగా



ఉమ్మడి జిల్లాలో 170 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, వారిలో నుండి అండర్ – 17, అండర్ – 14 బాల, బాలిక జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఎంపికైన వారు త్వరలో వనపర్తిలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ లో పాల్గొన్నట్లు తెలిపారు. గత సంవత్సరం అండర్ – 14 హుజురాబాద్ లో నిర్వహించగా అండర్ – 14 బాలికల జట్టు గోల్డ్ మెడల్ సాధించిందని గుర్తు చేశారు. అదే విధంగా ఎంపికైన క్రీడాకారులు జిల్లాకి గోల్డ్ మెడల్ తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా హాకీ ఎస్జీఎఫ్ కన్వీనర్ యేముల రవి కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు సత్యానంద్, చిరుత శ్రీనివాస్, రిటైర్డ్ పిడి సొల్లు సారయ్య, పిఈటిలు భాగ్యలక్ష్మి, రేణుక, అనిల్, శేఖర్, హుజురాబాద్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ క్లబ్ కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, కబడ్డీ క్లబ్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, హెచ్ఎం సత్య ప్రసాద్, సీనియర్ క్రీడాకారులు సాదుల శ్యాం సుందర్, సజ్జు, సాయి కృష్ణ, రాజేష్, విక్రమ్, సాంబ రాజు, వంశీ, పరబ్రహ్మం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పిఎస్)లకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ సమీక్షను సోమవారం నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పిలకు వారి జాబ్ చార్ట్ (ఉద్యోగ విధులు) గురించి వివరించారు. అలాగే ఎన్‌సిడి సర్వేను సమయానికి నిర్వహించి, వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. మధుమేహం, రక్తపోటు ఉన్న వారికి మందులు సక్రమంగా అందించాలన్నారు. అలాగే, జ్వర బాధితులకు డెంగ్యూ, మలేరియా ర్యాపిడ్ టెస్ట్‌లు నిర్వహించాలన్నారు. గర్భిణీ స్త్రీల ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయించి, కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని చెప్పారు. తగ్గని దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, దగ్గినప్పుడు తెమడ ఉండడం వంటి లక్షణాలు ఉన్నవారిని స్పూటం పరీక్షలకు పంపాలని సూచించారు. విధుల్లో సమయపాలన కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కెవి. సుధాకర్ రెడ్డి ఉన్నారు.



## హుజూరాబాద్ వార్త

# కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని.. హుజురాబాద్‌కు తరలించాలి..

**కేంద్ర మంత్రి బండి సహాయంతో..**

**హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి కోటి 50లక్షల వైద్య పరికరాలు అందజేత..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏళ్ల తరబడి ఈ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా లేక అరకొర సౌకర్యాలతో నడుస్తున్న హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా ప్రధాన ఆసుపత్రిని తరలిస్తే బాగుపడుతుంది. ఈ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రత్యేక చొరవను తీసుకుని, సిఎస్ఆర్ నిధులతో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి 15రకాల శాస్త్రీయ వైద్య పరికరాలను బండి సంజయ్‌కుమార్ హుజురాబాద్‌కు అందించడం అభినందనీయమని, జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కృష్ణారెడ్డితో పాటు పలువురు బిజెపి నాయకులు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సదుపాయాలను, ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని బిజెపి ఆధ్వర్యంలో సందర్శించిన సమయంలో ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వైద్యులు తెలియజేసారని, ఆ సమస్యను మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగానే ఆయన సానుకూలంగా స్పందించి, ఆసుపత్రిలో మెరుగైన వైద్య పరికరాల కోసం కోటి 50లక్షల రూపాయలు విలువ చేసే సామాగ్రిని కొనుగోలు చేసి, అందించడం జరిగిందన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరికొన్ని సమస్యలు ఉన్నాయని మంత్రి బండి సంజయ్‌కుమార్ సహకారంలో ఆసుపత్రిని మరింత ఆధునిక ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని కృష్ణారెడ్డి వైద్యులకు తెలిపారు. హుజురాబాద్ ప్రాంత ప్రజలకు ఈ సర్కారు ఆసుపత్రిక అత్యంత ముఖ్యమని, ఇలాంటి ఆసుపత్రిని అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ప్రస్తుతం మెడికల్ కళాశాల కేటాయించినందున అక్కడి ఆసుపత్రిని అక్కడ ఆసుపత్రిని హుజురాబాద్ తరలించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి డిమాండ్ చేసారు. అక్కడి ప్రభుత్వ అసుపత్రి ఇక్కడ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా హుజురాబాద్ మీదుగా నేషనల్ హైవే ఫోర్ లైన్స్ జాతీయ రహదారి వెళ్తున్నందున ప్రయాణికులకు అత్యవర పరిస్థితులు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలోని పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని హుజురాబాద్‌కు తరలించే విషయంలో సమాలోచనలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మాజీ ఫ్లోర్ లీడర్ ఫైళ్ల వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, యాంసాని శశిధర్, సబ్బని రమేష్, యాళ్ల సంజీవరెడ్డి, కొండాల్ రెడ్డి, కొలిపాక వెంకటేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వొడ్నాల చంద్రిక, వీరయ్య, దేవేంద్ర, హరీష్, జయశంకర్, విజయ్, బాబర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.





# పెద్దపల్లి వార్త

## కలెక్టరేట్‌లో ప్రజావాణి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## ఇద్దరికి 3 రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 15 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు సోమవారం హాజరు పరిచినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్ రావు తెలిపారు. ఇందులో 13 మందికి మొత్తం రూ.27వేల జరిమానా విధించారని, రెండవ సారి పట్టుబడ్డ ఇద్దరికి 3 రోజుల జైలు శిక్ష విధించారి పేర్కొన్నారు.

## బాల్య వివాహాలు చేయడం.. ప్రోత్సహించడం నేరం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని, బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప గుడి చౌరస్తాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించారు. ఒక ఆడపిల్ల పుట్టడం, బ్రతకడం, ఎదగడం, చదవడం దాని యొక్క నినాదాన్ని పిల్లలచే ప్రతిజ్ఞ చేయించారు. హెల్ప్ లైన్ నంబర్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, అకౌంటెంట్ సమత, సఖి సిఏ స్వప్న, ఐసిపిఎస్ (పివోఎన్ఐ) కనకరాజు, సిబ్బంది, నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, పోలీస్ సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ..అన్నదాతలకు అండగా ముఖ్యమంత్రి

.కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త



అన్నదాతలకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉంటారని ఎమ్మెల్యే విజయరామరావు అన్నారు .కూనారం గ్రామంలో ఐకేపీ సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చారు . మండలంలోని పలు గ్రామాలకు చెందిన 51 మంది లబ్దిదారులకు ..59,00,000/ లక్షల రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు .రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా సింగిల్ విండో ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాముడు తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్లు చదువు రామచంద్రారెడ్డి గజ్వేల్ పురుషోత్తం గోపగాని సారయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు గాగన వీణ సదయ్య నాయకులు, కార్యకర్తలు వ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యా సంస్థకు గ్యాస్ కనెక్షన్ అందించాలి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థకు అవసరం మేరకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద నూతన గ్యాస్ కనెక్షన్లు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ పేదలందరికీ గ్యాస్ కనెక్షన్ వచ్చేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో నూతనంగా 23 వేల రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, వాటిలో ఎవరికైనా గ్యాస్ కనెక్షన్ లేని పక్షంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం క్రింద స్కూల్ పేరు మీద అవసరమైన మేరకు గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 25 నాటికి జిల్లాలో ఏ విద్యా సంస్థలో కూడా కట్టెల పొయ్యి పైనా వంట చేయడానికి ఆస్కారం ఉండకుండా గ్యాస్ కనెక్షన్, అవసరమైన మేరకు పెద్ద గ్యాస్ స్టవ్ పంపిణీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త: ఎన్టీపీసీలోని సాయి సేవా సమితిలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ వాసవి మాత ఆలయ సముదాయం అధ్యక్షుడు కొమురవెల్లి లింగమూర్తి, జెడ్‌సి లయన్ నార్ల ప్రసాద్, సాయి సేవా సమితి అధ్యక్షులు పెండ్యాల విశ్వనాథ్, జనరల్ సెక్రటరీ అశోక్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో 163 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేకుర్తి వైద్యులు డాక్టర్ ప్రభాకర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 76 మందికి కంటి ఆపరేషన్ అవసరముండగా, 18 మందికి అధిక బిపి ఉండటంతో మిగితా 58 మందిని కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి బస్సులో తరలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొమురవెల్లి సుధాకర్, కట్కూరి శ్రావణ్, నటరాజ శేఖర్, గుంత వినోద్, కోదాటి ప్రవీణ్, గోపాల్ రావు, మామిడిపెల్లి శ్రీధర్, మహేందర్ రెడ్డి, రాహుల్, రోహిత్, రవితేజ తదితరులున్నారు.

## డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు





గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు రెన్యూవల్ కొరకు మేడ్చల్‌జిల్లా పోచారం మున్సిపాలిటీలోని సుప్రభాత్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం జీవన్ ప్రమాణ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవసరం గుర్తించి రిటైర్డ్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి ఫేస్ అతేంటికేషన్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లను కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, సింగరేణి కంపెనీకి సమర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనులకు దూరంగా హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో ఉన్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సౌలభ్యంకై లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని, ఇంటర్ నెట్ సెంటర్లలో రద్దీ ఉండటం, జీవన్ ప్రమాణ వెబ్ సైట్‌లో పొరబాటున సంస్థ పేరు నిర్ధయించడం వలన పెన్షన్ ఆగి పోయే ప్రమాదం గుర్తించి ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, సుద్దాల లక్ష్మీ నారాయణ, రాజ నర్సు, ఏ.ప్రభాకర్, సత్యనారాయణ, టి.రాజ్ కుమార్, చుక్కల నర్సయ్య, కొట్టె మల్లయ్య తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో ఈ నెల 6, 7న డిఎల్‌సి క్యాంపెయిన్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో సిఎంపిఎఫ్‌ఓ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7న డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ (డిఎల్‌సి) క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధికార ప్రతినిధి, ఎజిఎం పర్సనల్ పి.అరవింద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిఎం కార్యాలయంలోని కమ్యూనికేషన్ సెల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సిఎంపిఎఫ్ కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని, పెన్షనర్లు తమ డిజిటల్ సర్టిఫికేట్లను చేయించుకునేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

## రీజనల్ స్థాయి హాకీ పోటీలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: సింగరేణి ఆర్జీ 2 డబ్ల్యూపిఎస్ అండ్ జిఎ ఆధ్వర్యంలో స్థానిక అబ్దుల్ కలాం స్టేడియంలో రీజనల్ స్థాయి హాకీ పోటీలు సోమవారం జరిగాయి. ఈ పోటీల్లో ఆర్జీ 1, 2 జట్లు తలపడ్డాయి. ఇందులో ఆర్జీ 1 ఆర్జీ 2పై 3!!2 గోల్స్ తేడాతో విజయం సాధించింది. ఇరు జట్ల నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆర్జీ 1లో జరుగనున్న సింగరేణి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1, 2 స్పోర్ట్స్ సూపర్ వైజర్ హెచ్.రమేష్, నరేందర్ రెడ్డి, ఆర్జీ 1, 2 కో ఆర్డినేటర్స్ ఎస్.సత్యనారాయణ, సిహెచ్.కిషోర్ తదితరులున్నారు.

## కళాశాలల నిరవధిక బంద్‌కు ఎఐఎస్ఎఫ్ మద్దతు





గోదావరిఖని, ప్రభాతవార్త: ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. ప్రైవేట్ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు తలపెట్టిన నిరవధిక బంద్‌కు ఎఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సోమవారం కళాశాలల యాజమాన్యాలతో నాయకులు కలిసి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిరక్ష్యం చేయడం వల్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు తరచూ ఆటంకాలు కలుగుతున్న ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గు చేటన్నారు. సిఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం విద్యాశాఖ పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వెంటనే ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పెండింగ్ ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ఎఐఎస్ఎఫ్ విద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వంపై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జశ్వంత్, అభిలాష్, మహర్షి డిగ్రీ కళాశాల ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సేవల కోసమే న్యాయ సేవా కేంద్రాలు

### సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వర్ రావ్



**మెట్ పల్లి కల్చరల్. ప్రభాత వార్త:** పేద ప్రజలు మరియు బాధితుల కోసమే ఉచిత న్యాయ సేవా కేంద్రాలు ఉన్నాయని సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ డి. నాగేశ్వర్ రావు అన్నారు. సోమవారం లీగల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ గదిలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డబ్బులు చెల్లించి న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేనివారికి మండల లీగల్ సర్వీసెస్ ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసే సౌకర్యం ఉందన్నారు. పోలీస్ స్టేషన్ లో న్యాయం జరగని పక్షంలో కూడా బాధితులు కేంద్రాన్ని సంప్రదించి సత్వర న్యాయం పొందవచ్చన్నారు. లోక్ అదాలత్ కార్యక్రమాలు కూడా లీగల్ సర్వీసెస్ కేంద్రాల ద్వారే జరుగుతాయాని, ఈ నెల 15 రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ హాఫీజ్, మీడియాషన్ సభ్యులు మచ్చ రమణ మూర్తి, చాప వందన, ఒజ్జెల శ్రీనివాస్, తునికి వేణుగోపాల్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ ఉమామహేశ్వర వ్రత మహోత్సవ పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయంలో గత రెండు రోజులుగా అంగరంగ వైభ శ్రీ అన్నపూర్ణాదేవి శ్రీ నందీ ధ్వజస్తంభ పున ప్రతిష్ట, రాత్రి కార్తీక దీపోత్సవం, త్రయాహ్నిక 108 జంటలచే లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి... సోమవారం ఈరోజుతో ముగియడంతో మహాదేవునికి ప్రత్యేక అభిషేకాలు అన్న పూజా కార్యక్రమాన్ని నిర్వహించి మంగళ హారతులను సమర్పించారు. అనంతరం సామూహిక శ్రీ ఉమామహేశ్వర వ్రత మహోత్సవ పూజా కార్యక్రమంలో విశేష సంఖ్యలో భార్యాభర్తలు పాల్గొని భక్తిశ్రద్ధలతో శ్రీ ఉమామహేశ్వర వ్రతాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు శ్రీమన్ నందు వేణుగోపాల చారి కౌశిక పర్యవేక్షణలో నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుంటి జగదీశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు అనువంశీయ ధర్మకర్తలు నరేందుల అమర్, పల్లెర్ల శంకర్రావు , కొత్తపెల్లి శ్రీనివాస్ వూటూరి శ్రీలత లక్ష్మీనరసింహారావు వూటూరి భాస్కర్, ప్రసాద్ , వేణుగోపాల్ , భక్తులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



## చిన్న దుర్గయ్యకు అంబేద్కర్ సంఘం నాయకుల సన్మానం

మల్యాల , ప్రభాతవార్త



ఆర్ జి ఎన్ మానవ హక్కుల సంస్థ, అవినీతి నిరోధక సంస్థ జగిత్యాల జిల్లా మల్యాల మండలం అధ్యక్షుడిగా తాటిపల్లి గ్రామానికి చెందిన బెజ్జంకి చిన్న దుర్గయ్య (బుజ్జన్న) ను సంస్థ జాతీయ అధ్యక్షులు, వ్యవస్థాపకులు దేవానంద నాయుడు, జాతీయ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు లక్ష్మీర్నాజ లు నియమించారు, కాగా మండల శాఖ అధ్యక్షునిగా నియమితులైన చిన్న దుర్గయ్యను సోమవారం మల్యాల మండలం అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుముప్పారపు రామస్వామి, మల్యాల ఈశ్వర్, నక్క రాజయ్య, గుడిసె రవి, మోత్కుల నరసయ్య, నక్క చిన్ని పాల్గొన్నారు,

## నేడు రెండు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం మద్దుట్ల విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు గాను సబ్ స్టేషన్ లో బ్రేకర్ పనులు నిర్వహిస్తున్నట్లు రామన్నపేట విద్యుత్ ఏఈ ఆకునూరి శ్రీనివాస్ తెలిపారు, ఈ పనులను ఈ నెల 4 న మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు చేపడుతున్నట్లు, ఈ పనులు నిర్వహణ కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని మద్దుట్ల రూరల్, గొర్రె గుండం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని , అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ కోరారు,

## కొండగట్టు అంజన్నకు కార్తీక పూజలు

మల్యాల , ప్రభాత వార్త



ప్రముఖ పుణ్యక్షేత్రాన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రతిరోజు ప్రత్యేక అలంకరణ , ప్రత్యేక పూజలు, దీపోత్సవం నిర్వహిస్తున్నారు, కాగా,సోమవారం రోజు సాయంత్రం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేకించి ఏర్పాటుచేసిన వేదికపై శ్రీ ఆంజనేయ స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అంతే కాకుండా ఆలయంలో తమలపాకులు, పుష్పాలతో ఓం,,,, ఆకారంలో అలం కరణ చేశారు, కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు,

## ఆర్గనైజర్ కమిటీ లో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కు చోటు



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో 7 డివిజన్ల లో ప్రచార బాధ్యతలలో భాగంగా కాంగ్రెస్ పార్టీలో సమన్వయం కోసం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మహిళ కమిటీ ప్రత్యేకంగా నియ మించారు...హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆర్గనైజర్ కమిటీ లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కు చోటు కల్పించారు.ఈసందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియా కు ఒక ప్రకటన విడుదల చేశారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా ప్రచార బాధ్యతల్లో ఉన్న వారి తో ఈ కమిటీ ఎప్పటికప్పుడు సమన్వయం చేయనుంది.

# చొప్పదండి వార్త



## ఆరోగ్య సేవల బలోపేతంపై అవగాహన

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలంలో ఆరోగ్య సేవల బలోపేతంకై సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేన్ద్రంద్ర లో అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఏఎన్ఎంలు తమ సేవా పరిధిలో ఆరోగ్య సేవలు అందిస్తూ, పారదర్శకంగా సమర్థవంతమైన, స్పష్టతతో కూడిన సమగ్ర రిపోర్టింగ్ విధానాలు, వ్యవస్థలపై ఎప్పటికప్పుడు బాధ్యతతో అమలు చేయాలని పేర్కొన్నారు, కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి మోనిక, జిల్లా ప్రాజెక్ట అధికారి రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్యోతి, హెచ్వీఓ తోపాటు సూపర్వైజర్లు పాల్గొన్నారు,

## వృద్ధ మహిళపై దొంగతనం

గంగాధర,ప్రభాత వార్త :

గంగాధర మండ్నల కోట్ల నరసింహుల పల్లే గ్రామానికి చెందిన వేముల సత్తమ్మ ఆదివారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తుండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందుకు వచ్చి తలుపులు తెరువు అమ్మ అని బలంగా తలుపులు కొట్టడంతో తలపు గడిదెబ్బతిని తెరుచుకుంది మాస్కు ధరించిన వ్యక్తి ఇంట్లో ప్రవేశించి సత్యమ్మ మెడలో నుంచి రెండున్నర తులాల పుస్తెల తాడు కత్తిరించుకొని పోయాడు. ఈ ఘటనపై బాధితురాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా గంగాధర ఎస్ఐ బి. వంశీకృష్ణ కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించామన్నారు

## విద్యారంగానికి గుండు పుష్పలత అందించిన సేవలు అభినందనీయం

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్

**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యారంగానికి గుండు పుష్పలత అందించిన సేవలు అభినంద నీయమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మండల విద్యాధికారి పి మోహన్ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు



గుండు పుష్పలత పదవి విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు విద్యారంగంలో ఎందరో విద్యార్థులను అత్యున్నతులుగా తీర్చి దిద్దిన ఆమె సేవలను విద్యారంగం ఎప్పటికీ కూడా మర్చిపోలేదని అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేసి వారి జీవితానికి బాటలువేస్తారని అన్నారు ఉపాధ్యాయుడు లేని సమాజాన్ని ఎవరు ఊహించుకోలేరని తెలిపారు అనంతరం పదవి విరమణ పొందిన పుష్పలత విద్యార్థులకు 30 వేల విలువగల షూ లను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ జలీల్ ఆర్నకొండ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస దీక్షితులు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ పలువురు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## ఎక్సెల్ బైక్ ను ఢీకొన్న తార్ జీప్

### ఒకరికి తీవ్ర గాయాలు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ తాటిపెల్లి గ్రామానికి చెందిన గంగరాజం వరి ధాన్యాన్ని బీట్లో ఆరబోసి ఇంటికి తిరిగి వస్తుండగా, ఎక్సెల్ బైక్ పై రోడ్డు దాటుతున్న సమయంలో వెనకనుండి జీప్ తార్ వాహనం బలంగా ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలైన గంగ రాజమును స్థానికులు జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న గంగ రాజం పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినించుకోండి

ధర్మపురి, ప్రభాతవార్త.

ధర్మపురిలో ఈనెల 15న నిర్వహించనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యేగి జానకి అన్నారు ధర్మపురి కోర్టులో సోమవారం న్యాయవాదులుతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జానకి మాట్లాడుతూ కక్షి దారులు పగ, ప్రతికారాలకు పోకుండా, రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీ మార్గమే రాజా మార్గమని, కేసులతో కొట్లాడితే ఎవరో ఒకరే గెలుస్తారని,అదే రాజీమార్గం ద్వారా ఇద్దరు గెలుస్తారని సూచించారు. సివిల్ కేసులు,వివాహ కేసులు మోటార్ ప్రమాద , చెక్ బౌన్స్ తదితర కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలని, ఇదొక మంచి అవకాశం అని ఆమె. సూచించారు. ఈ కార్యక్రమంలో భారత్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ కుమార్, న్యాయవాదులు జితేందర్ రెడ్డి,రౌతు రాజేష్,జాజల రమేష్,కస్తూరి శరత్ కుమార్, రామడుగు రాజేష్,ఇమ్మడి శ్రీనివాస్

## ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు డుమ్మా

**తాహాసిల్దార్ పర్యవేక్షణ కరువు**

చందుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరు కాకపోవడం తో కింది స్థాయి సిబ్బంది హాజరు కావడం కనిపించింది. చందుర్తి తాహాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఏ ఒక్క మండల స్థాయి అధికారి కూడా హాజరు కాలేదు, కిందిస్థాయి సిబ్బందిని ప్రజావాణి కార్యక్రమానికి పంపించి అధికారుల చేతులు దులుపుకుంటున్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచవలసిన మండల తాహాసిల్దార్ కూడ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనకుండా కార్యాలయంలో కూర్చున్నాడు. దీంతో



ప్రజావాణికి వచ్చిన వివిధ శాఖల సిబ్బంది సెల్ ఫోన్ లో నిమగ్నమయ్యారు. గతంలో ఇక్కడ కలెక్టర్ గా పనిచేసిన సందీప్ కుమార్ ఝా సమయంలో మండల అధికారులు పూర్తిస్థాయిలో ప్రజావాణికి హాజరయ్యే వారు. ఇటీవల కలెక్టర్ బదిలీ కావడంతో అధికారులు సక్రమంగా ప్రజావాణి కి హాజరు కావడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యే విధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

## ప్రజాతంత్ర జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త కొనరావుపేట

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి అని అఖిలభారత మహిళ ప్రజాతంత్ర మహిళా సంఘ జిల్లా అధ్యక్షురాలు జవాజి విమల అన్నారు సోమవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ జనవరి 25 నుండి 28 వరకు జరుగుతున్నాయి.హార్ధిక సహకారాలు అందించండి అనే పిలుపులో భాగంగా ఇంటింటి ప్రచారం చేస్తూ వార్డు కమిటీలు వేశారు జరిగింది.కోనరావుపేట మండల కేంద్రంలో ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు రోడ్డ పద్మ, తైదల పుష్ప, గాలి మల్లవ్వ, సాధిక, లక్ష్మీ ్మనరసమ్మ తదితరులను ఎన్నుకున్నారు భవిష్యత్తులో మహిళలపై జరుగుతున్న సమస్యలను అలాగే ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అదేవిధంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, పావుల వడ్డీ, పెన్షన్, ఇండ్లు లేని మహిళలకు ఇండ్లు రావాలని గంజాయి డ్రగ్స్ వీటిపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పనిచేస్తుందని మహిళలకు ఎలాంటి సమస్యలు వచ్చినా సమస్యలను పరిష్కరించే దిశగా ఈ సంఘందోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ధర్మపురి వార్త

## సన్నాలకు బోనస్ ఇప్పించాలని తహసిల్దార్ కు వినతి

.ధర్మపురి, ప్రభాతవార్త.



రబీ సీజన్ లో కొనుగోలు చేసిన సన్నాలకు బోనస్ ఇప్పించాలని కోరుతూ బిజెపి నాయకులు సోమ వారం తహసిల్దార్ కు ప్రతిపత్రం అందించారు. సన్నాళ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదని పేర్కొన్నారు. అలాగే అకాల వర్షాలతో ఖరీఫ్ పంట దెబ్బతిన్నదని, దాంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని సొసైటీ సెంటర్లను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుమ్మరి తిరుపతి, గాజు భాస్కర్, పిల్లి శ్రీనివాస్, నలుమాసు వైకుంఠం, బెజ్జారపు లవన్, ఆకుల శ్రీనివాస్, పల్లేర్ల సురేందర్, తిరుమందా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సన్నాలకు బోనస్ ఇప్పించాలని తహసిల్దార్ కు వినతి

ధర్మపురి, ప్రభాతవార్త.



రబీ సీజన్ లో కొనుగోలు చేసిన సన్నాలకు బోనస్ ఇప్పించాలని కోరుతూ బిజెపి నాయకులు సోమవారం తహసిల్దార్ కు ప్రతిపత్రం అందించారు. సన్నాళ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదని పేర్కొన్నారు. అలాగే అకాల వర్షాలతో ఖరీఫ్ పంట దెబ్బతిన్నదని, దాంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని సొసైటీ సెంటర్లను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుమ్మరి తిరుపతి, గాజు భాస్కర్, పిల్లి శ్రీనివాస్, నలుమాసు వైకుంఠం, బెజ్జారపు లవన్, ఆకుల శ్రీనివాస్, పల్లేర్ల సురేందర్, తిరుమందా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

కొనరావుపేట ప్రభాతవార్త

అర్హులైన వికలాంగులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మండల వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పల్లం లింగయ్య అన్నారు. మండల కేంద్రంలో తాసిల్దార్ వరలక్షి ్మకి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వికలాంగులకు స్కూటీలు అందజేయాలని సర్వే నెంబర్ 367 లో గల వికలాంగులకు కేటాయించిన భూమిలో పక్కా భవనం నిర్మించాలని మండల కేంద్రంలోని దివ్యాంగుల పాఠశాలలో చదువుతున్న దివ్యాంగుల విద్యార్థులకు పాఠశాల రావడానికి ప్రత్యేక వాహనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రపంచ వికలాంగుల దినోత్సవం ప్రభుత్వం అన్ని శాఖ కార్యాలయ ఆవరణలో అధికారికంగా జరపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నూనె మల్లేశం, రవీందర్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పై ఆది ఆగ్రహం

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:

ప్రజలకు కష్టాలు వస్తే, వారికీ అండగా నిలువడం తోపాటు సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు నిరక్ష ్యం వహిస్తే ఎట్లా అని అధికారుల పై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండలం సుద్దాలలోని కావేరి కాటన్ ఇండస్ట్రీస్ లో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థానిక తహసీల్దార్ వరలక్షి ్మ ని కొండాపూర్‌నిమ్మపల్లి ప్రధాన రహదారి పై పెంటి వాగు వద్ద తుఫాన్ కు కొట్టుకు పోయిన రహదారి పనుల పునరుద్దరణ పనులు చేపట్టడంలో ఎందుకు నిరక్ష ్యం వహిస్తున్నారని అడిగారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తీసుకపోయందుకు రోడ్డు రవాణా సౌకర్యం లేదని రైతులు తమ దృష్టికి తీసుకవచ్చారని అన్నారు. రోడ్డు మరమ్మతుకు ఆదేశాలు జారిచేసిన పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఆర్డీవో తో తాను ఫోన్ చేయించిన స్పందించక పోతే ఎలా.. అని మరోసారి ఇంచార్జి కలెక్టర్ గరిమా ఆగర్వాల్ సాక్షి గా ఆసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా మూలవాగు పై పెండింగ్ లో వంతెలను నిర్మించి, ప్రజల కష్టాలు తీర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. ఒక్కసారిగా అధికారుల పై ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఒక్కసారిగా నాయకులు, కార్యకర్తలు అవక్కయ్యారు. ఎమ్మెల్యే ఆదేశాల తో సాయంత్రం పెంటి వాగు పై మట్టి పోయించి, ఆ రహదారి వెంట రాకపోకలు సాగేలా తహసీల్దార్ వరలక్షి ్మ చర్యలు చేపట్టారు.

## అంగన్వాడిల్లో ఎగ్ బిర్యాని ఏది

**నిధుల లేమితో చేతులెత్తేసిన వైనం. కేంద్రాల్లో కొరవడిన సౌకర్యాలు.**

కోనరావుపేట ప్రభాతవార్త

అంగన్వాడీల్లో హాజరు శాతం పెంచి చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం జూన్లో ఎగ్ బిర్యాని పథకాన్ని అంగన్వాడీల్లో అట్టహాసంగా ప్రారం భించింది. కానీ కొన్ని కేంద్రాల్లో కొరవడిన సౌకర్యాలు, నిధుల లేమితో ఎగ్ బిర్యాని సొంత ఖర్చులతో భరించి "లేమని టీచర్లు చెప్పడంతో ఎగ్ బిర్యాని పథకం ఒక్కరోజుతోనే ముగిసి పోయాయి.అంగన్వాడీల పాత్ర క్రీయాశీలకం..ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర క్రీయాశీలకంగా మారింది. కేంద్రాల బలో పేతానికి ప్రభుత్వం సంస్కరణలు చేపట్టింది. ఇందులో భాగంగానే చిన్నారులకు ఎకరూప దుస్తులు, పక్క భవనాలకు నిధులు మంజూరు చేస్తూ పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్ర ణాళికలు సిద్ధం చేసింది. పౌష్టికాహార లోపంతో చిన్నారులు బాధపడకుండా ఉండేందుకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో గుడ్లు, పాలు, బాలమృతం పిల్లలకు మధ్యాహ్న భోజనంతో పాటు చిరుతిళ్లను అందిస్తున్నారు. పోషకాహారాన్ని మరింత బలోపేతం చేస్తూ ఆరోగ్య లక్ష్మీ ్మ పథకంలో భాగంగా ఈ ఏడాది జూన్ 11న ఎగ్ బిర్యాని పథకాన్ని అమలులోకి తెచ్చారు. పథకం అమలులో ఆరంభంలో నే శూరత్వం ప్రదర్శించిన అధికారులు అనంతరం పథకాన్ని అమలు చేయడంలో అధికారులు ఆసక్తి చూపడం లేదు.నిలిచిపోయిన ఎగ్ బిర్యాని.ఎగ్ బిర్యాని ఒక్కరోజుతోనే నిలిచిపోయింది. కొనరావుపేటమండలం లోని47కొనరావుపేటఅంగన్వాడీకేంద్రాలుండగా, ఇందులో మొత్తం పిల్లలు 2129 గర్భవతులు 239బాలింతలు195మంది ఉన్నారు. వీరికి అంగన్వాడీలో రోజు పాలు గుడ్డుతో కూడిన భోజనం అందిస్తున్నారు. అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో పిల్లలనుతల్లిదండ్రులను ఆకర్షించి కేంద్రాల్లోకి పిల్లల ప్రవేశాలను పెంచేందుకు ప్రభుత్వం ఈ ఏడాది ఎగ్ బిర్యాని పథకానికి శ్రీకారం చుట్టింది. జూన్ లో మండలంలోని అన్ని ఆంగన్వాడీల్లో ఎగ్ బిర్యాని తయారు చేసి పిల్లలకు పెట్టారు అప్పటినుంచి ఇప్పటివరకు పెట్టలేదు అంగన్వాడి కేంద్రంలో ఉండే బియ్యం, ఆహార పదార్థాలతో వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యాని అందించాలని ప్రభుత్వం ఆ దేశాలు జారీ చేసింది. కానీ ప్రభుత్వం ఎలాంటి అదనపు నిధులు కేటాయించకపోవడంతో ఎగ్ బిర్యాని పథకం ఆదిలోనే అపోయింది.

ప్రభుత్వం ప్రకటన లకే పరిమితం. సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి పూజం విమల.ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం అవుతుంది. అంగన్వాడీలలో పిల్లల సంఖ్యపెరగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఎగ్ బిర్యానీ పథకాన్ని అమలు చేసింది కానీ ఈ పథకాన్ని ప్రారంభించిన కొన్ని రోజులకి అమలు చేయడం మర్చిపోయారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పది రోజుల జైలు శిక్ష

గొల్లపల్లి, ప్రభాతవార్త :

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తి కి సోమవారం జగిత్యాల ప్రత్యేక ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి గంప కరుణాకర్ పది రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించినట్టు గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.మూడు రోజుల క్రితం గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా జగదేవ్ పేట గ్రామానికి చెందిన ఒల్లేపు సమ్మయ్య మద్యం సేవించి ద్విచక్రవాహనంపై వచ్చాడు. అతనికి బ్రీత్ అనలైజర్ తో తనిఖీ చేయగా 550 బి ఏ సి రావడంతో కేసు నమోదు చేసి సోమవారం జగిత్యాల కోర్టులో హాజరుపరిచారు పది రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనాలు నడపాలని వాహనదారులకు ఎస్ఐ సూచించారు.

## 8 లోపు క్రీడా, యువజన సంఘాల రిజిస్ట్రేషన్ పత్రాలు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 8 లోపు క్రీడా, యువజన సంఘాల రిజిస్ట్రేషన్ పత్రాలు సమర్పించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ.సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలోని రిజిస్టర్ కాబడిన వివిధ క్రీడా , యువజన సంఘాలకు సంబందించిన రిజిస్ట్రేషన్ పత్రాలను నవంబర్ 8 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి కార్యాలయం మొదటి అంతస్తు రూం నెంబర్ 225, జిల్లా సమీకృత కార్యాలయం పెద్దపల్లిలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9989090097ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## లాభాల వాటా, బోనస్ చెల్లించడంలో నిరక్ష్యం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి రిటైర్డ్ కార్మికులకు లాభాల వాటా, బోనస్ చెల్లించడంలో యాజమాన్యం నిరక్ష్యం వహిస్తుందని ఐఎఫ్‌టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జిఎల్‌బికెఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ అన్నారు. గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. సింగరేణి యాజమాన్యం రిటైర్డ్ కార్మికుల ఎదురుచూపులు, ఆందోళన అర్థం చేసుకోవాలని, 202425 సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటా, లాభాల బోనస్‌ను యాజమాన్యం నిరక్ష్యం చేయకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, ఐ.రాజేశం, ఎం.కొమురయ్య, ఎస్.ప్రసాద్, ఎడ్ల రవి కుమార్, తిరుపతి తదితరులున్నారు.

## 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

ఓదెల, ప్రభాతవార్త:

బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం ఓదెల మండల కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ పెద్దపల్లి కమిటీ పక్షాన బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా కన్వీనర్ జాగిరి అంజి గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని తహసిల్దార్ ధీరజ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అంజి గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్ లోపొందుపరిచేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేసి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ శేఖర్ బాబు, డిఎస్పి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాతంగి రేవంత్,కాల్వ శ్రీరాంపూర్ మండల బీసీ, ఎస్సీ , ఎస్టీ కన్వీనర్ జక్కె విష్ణు వర్ధన్ గౌడ్ , శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు

### చార్జీలు పై మీసేవ నిర్వాహకులకు తహసిల్దార్ హెచ్చరిక

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని మీసేవ నిర్వాహకులు వినియోగదారుల వద్ద నుండి అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఓదెల తహసిల్దార్ ధీరజ్ కుమార్ హెచ్చరించారు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్ మండలంలోని మీసేవ నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీసేవ కేంద్రాలకు వచ్చే వినియోగదారులతో మర్యాదగా మాట్లాడాలని ప్రభుత్వం రూపొందించిన ధ్రువ పత్రములకు సంబంధించి ప్రతి కేంద్రంలో చార్జీల పట్టిక ఏర్పాటు చేయాలని ఏలాంటి లోటుపాట్లకు తావు లేకుండా వినియోగదారులకు సేవలు అందించాలని ఈ సందర్భంగా తహసిల్దార్ మీసేవ నిర్వాహకులకు వివరించారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మీసేవ నిర్వాహకులు పనిచేయాలని ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని మీసేవ నిర్వాహకులకు సూచించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ఓదెల, ప్రభాతవార్త:

మడక గ్రామంలో పిట్టల వెంకటేష్ 23 సంవత్సరాలు తండ్రితో పాటు కూలి పనులు చేసేవాడు అధిక బరువు లు లేపడం వలన అప్పుడప్పుడు కడుపునొప్పి వస్తుందని బాధపడేవాడు కడుపునొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది నిన్న రాత్రి 9 గంటల 30 నిమిషాలకు ఏదో పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు గమనించి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్లు పరీక్షి ంచి చనిపోయినాడు అని చెప్పినారని మృతుని తండ్రి వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని పొత్కపల్లి పోలీసులు తెలిపినారు

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



మడక గ్రామస్తుడైన ఆవుల మల్లయ్య 72 సంవత్సరాలు అను వ్యక్తి చెరువు కట్ట వద్ద బహిర్భూమికి వెళ్లి కడుక్కోవడానికి చెరువు నీటిలోకి దిగగా ప్రమాద వశత్తు జారీ పడి మునిగి ఊపిరి ఆగి చనిపోయాడు అని అతని కుమారుడు ఆవుల కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు

## ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలి ఇంటర్ నోడల్ అధికారిని కల్పన

మంథని ప్రభాతవార్త:



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధనకు అధ్యాపకులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయాలని పెద్దపెల్లి జిల్లా నోడల్ ఆధికారిని కల్పన సూచించారు. సోమవారం మంథని పట్టణంలోని బాలుర,బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఫలితాలపై చర్చించారు. త్వరగా సిలబస్ పూర్తి చేసి రివిజన్ కు ఎక్కువ సమయం కేటాయించాలన్నారు. వార్షిక పరీక్షల టైం టేబుల్ విడుదలైన నేపథ్యంలో పరీక్షల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ముఖ గుర్తింపు ద్వారా హాజరు శాతాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు .కళాశాలకు హాజరు కాకపోతే పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షల్లో విజయం సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ఈ సమయం ఎంతో కీలకంగా ఉంటుందని, సద్వినియోగం చేసుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవ చ్చన్నారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షి ంచిన అనంతరం రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, అధ్యాపకులు, పాల్గొన్నారు.

## భౌతిక దాడి చేయడం హేయమైన చర్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర 36వ సర్వసభ్య సమావేశంలో తనపై భౌతిక దాడి చేయడం హేయమైన చర్యని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత జూన్ నెలలో సంఘ నియమావళికి విరుద్దంగా సంఘం నుండి సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోర్ట్‌కు వెళ్లి ఆ సస్పెన్షన్ ఎత్తివేస్తూ వచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఇచ్చేందుకు జిల్లెల్లగూడలోని సామ యాదిరెడ్డి గార్డెన్స్‌కు వెళ్లి వారికీ అందజేస్తున్న క్రమంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి ఆజ్ఞలతో వివిధ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తనపై భౌతిక దాడి చేసి చంపుతామని బెదిరించారని ఆరోపించారు. ఇలా ఒక సంఘ సర్వసభ్య సమావేశంలో భౌతిక దాడులకు దిగడం, చంపుతామని బెదిరించడం, కోర్ట్ ఉత్తర్వులను దిక్కరించడం సరికాదని, ఇది పిరికిపందల చర్యన్నారు. భౌతిక దాడి చేసి, బెదిరింపులకు గురి చేసి, కోర్టు ఉత్తర్వులను దిక్కరించడం ద్వారా ఏమి సాధించలేరని. ప్రజాస్వామ్య బద్దంగా రాజ్యాంగానికి లోబడి పని చేసినపుడే సంఘం సంస్కరించబడుతుందని వారు తెలిపారు.

## వెన్నంపల్లికి క్రైనెట్ హాల్ట్ బస్సు సౌకర్యం కల్పించండి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వెన్నంపల్లి గ్రామానికి క్రైనెట్ హాల్ట్ బస్సు సౌకర్యం కల్పించాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచందర్ కోరారు. సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ దాసరి వేణుకు ఆయన విన్నవించారు. సాయంత్రం ఆరు తర్వాత బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, కాల్వ శ్రీరాంపూర్ మండలం నుంచి, నిత్యం వివిధ గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చి పని చేసుకుని వెళ్లే వారికి సౌకర్యంగా బస్సు నడిపించాలని వారిని కోరారు.

## బిజెపి ఆధ్వర్యంలో సంబురాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ముంబైలో జరిగిన ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్2025 ఫైనల్ మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికాపై భారత మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించడం పట్ల బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సంబురాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. భారత జట్టు విజయం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం 'జై హింద్', 'భారత్ మాతా కి జై', 'టీమ్ ఇండియా జిందాబాద్' నినాదాలతో మార్మోగింది. సంధ్యారాణి మాట్లాడుతూ భారత మహిళా జట్టు ప్రదర్శన దేశానికి గర్వకారణమని, ఈ విజయం కేవలం ఒక క్రీడా విజయం మాత్రమే కాదని, ప్రతి మహిళలో ఉన్న ప్రతిభకు ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, జక్కుల పద్మ, జక్కని బాల కిషన్, శిలారపు కళ్యాణ్, ఉమర్, మంత్రి సురేష్ తదితరులున్నారు.

# మంథని వార్త



## గోదావరిలో స్నానానికి వెళ్లి యువకుడు గల్లంతు

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని మర్రివాడ కు చెందిన రావి కంటి సాయి (26) అనే యువకుడు సోమవారం గోదావరి నది లో స్నానం చేయడానికి వెళ్లి గల్లంతయ్యాడు. కాగా ఈ విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం వెంటనే గాలింపు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంఘటన సమాచారం అందుకున్న వెంటనే మంథని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది,మంథని మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు. గల్లంతైన రావికంటి సాయి ఆచూకీ కోసం రెస్క్యూ టీమ్ ప్రత్యేక బోటు ఏర్పాటు చేసి పోలీసులతో పాటు మున్సిపల్ కమిషనర్ మనోహర్ సైతం గోదావరి నది లో తీవ్రంగా గాలించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చర్యలు చేపట్టిన గోదావరిలో మునిగిన యువకుడు మృతదేహం దొరకలేదు. రాత్రి వేళలో కూడా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపడు తున్నారు. కాగా మంత్రి శ్రీధర్ బాబు గల్లంతైన వ్యక్తి కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా ఈ సంఘటన మాత్రమే తీవ్ర విషాదం నెలకొంది.

## మల్లయ్య మృతికి శ్రీధర్ బాబు సంతాపం

మంథని ప్రభాతవార్త:



మంథని మాజీ సర్పంచ్ ఒడ్నల శ్రీనివాస్ ఒడ్నల చిన్న మల్లయ్య సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల ప్రచార కన్వీనర్ మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితులు గా ఉన్న ఒడ్నల శ్రీనివాస్ తండ్రి చిన్న మల్లయ్య మరణ వార్త తెలుసుకున్న వెంటనే మంత్రి శ్రీధర్ బాబు శ్రీనివాస్ కు ఫోన్ చేసి సంతాపం వ్యక్తం చేశారు. మంథని లో చిన్న మల్లయ్య భౌతిక గాయనికి కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్ సెల్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రమా సురేష్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతి నిధులు నివాళులు అర్పించారు. చిన్న మల్లయ్య మృతి పట్ల బట్టల దుకాణాలు మూసి వేమంథని పట్టణంలో చిన్న మల్లయ్య గత 50 సంవత్సరాల నుండి బట్టల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నారు. కాగా మల్లయ్య మృతి పట్ల పట్టణంలోని బట్టల వ్యాపార సంస్థలు సంతాప సూచకంగా సోమవారం బంద్ పాటించాయి. పట్టణంలోని పద్మశాలి విధిలో చిన్న మల్లయ్య మరణించగా సోమవారం ఆయన పార్థీవ దేహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట పలువురు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు

## క్రైస్తవ సమాధుల స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మంథని ప్రభాతవార్త:




మంథని పట్టణంలోని క్రైస్తవ సమాధుల స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు డేవిడ్, జయరాజు, అశోక్, జోషి లు కోరారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని పట్టణంలోని సర్వే నెంబర్ 314 లో ప్రభుత్వం 34 గుంటల స్థలాలు క్రైస్తవ సమాధుల స్థలానికి కేటాయించారని స్థలానికి ప్రభుత్వ రక్షణ కల్పించాలని వారు కోరారు ఈ విలేకరుల సమావేశంలో పాస్టర్లు నవీన్ సుదర్శన్ రాజకుమార్ జకరయ్య ప్రభాకర్ రాజు డేవిడ్ లు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలను పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వేములవాడ టౌన్, ప్రభాతవార్తరైతులకు

అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మీ ృ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు. పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి



8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. కపాస్ కిసాన్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.

## మత్స్య కార్మికుల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

జిల్లాలో 1కోటి48 లక్షల పిల్లలు విడుదల చేస్తాం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మల్కపేట రిజర్వాయర్ లో ఉచిత చేపపిల్లల విడుద హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.

.కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:



మత్స్య కార్మిక కుటుంబాల ఆర్థిక అభివృద్ధి సాధించేడమే ప్రభుత్వ లక్ష ్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో మల్కపేట రిజర్వాయర్ లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు 100!! సబ్సిడీతో ఉచిత చేప బిల్లులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నారన్నారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. మత్స్యకారులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోనికి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 456 చెరువుల్లో రూ. కోటి 78 లక్షల విలువైన 1కోటి 48 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నిర్వహించనున్నామని తెలిపారు. మల్కపేట రిజర్వాయర్లో మొత్తం 7 లక్షల 50 వేల చేపపిల్లలు పోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. 80 నుంచి 100 ఎం ఎం సైజ్ ఉన్న 1,74, 674 చేప పిల్లలు పోశారు. మత్స్య కారులకు ఉపాధి కల్పించేందుకు కేజ్ కల్చర్, ఇతర విధానాలు అమలు చేస్తామని వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. మల్కపేట రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట మండలంలోని గ్రామాల పొలాలకు సాగు నీరు విడుదల చేశామని గుర్తు చేశారు. మల్కపేట రిజర్వాయర్ పైకి వెళ్లే సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

.రుద్రంగి ప్రభాతవార్త:

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందని రుద్రంగి ఎఎంసీ చైర్మన్ చెలుకతిరుపతి అన్నారు. సోమవారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్నిఅధికారులు, నాయకులతో కలిసి ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్రభుత్వ ధ్యేయమని, రైతుల పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మొక్కజొన్న, వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. మొక్కజొన్న క్వింటాలుకు 2400 రూపాయల మద్దతు ధర ఉందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని కొత్త కొత్త పంటల సాగు ఆలోచచేయాలని, పండిన ధాన్యం మార్కెటింగ్ చేయటం ద్వారా నే రైతులకులాభం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జలపతి, జక్కు మోహన్, వంశీ ,లింగారెడ్డి, డైరెక్టర్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ లక్ష్మీ ృనరసయ్య, గంగారం, మదన్లాల్, మోహన్, ఏలేటి చిన్నారెడ్డి, మదన్ లాల్, అడ్డాబోర్ రాజు, బడి తండ రామదాస్, రూప్ లాక్, నారాయణ, కిషన్ నాయక్ రాములు దైవ తిరుపతి మోహన్, లకవత్ బాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు పూర్తి

ీరుద్రంగి ప్రభాతవార్త: ప్రతి ఏటా కార్తీక మాసంలో నిర్వహించనున్న రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ ృ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 4వ తేది(నేటి) నుంచి కన్నులవిందుగా ప్రారంభం కానున్నాయి. ఆధ్యాత్మిక చింతన, భక్తుల కిటకిట మధ్య స్వామి వారి కళ్యాణోత్సవం, మహా జాతర, రథోత్సవ వేడుకలతో లక్ష్మీ ృ నరసింహ స్వామి వారి ఆలయం మార్మోగనుంది. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో సభ్యులు, గ్రామపంచాయితీ పాలకవర్గం బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుండా కుడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు కావునాభక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా దాతల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసి చైర్మన్

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండలం మానాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ఫెడ్ కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలోమొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చిలుకల తిరుపతి ప్రారంభించారు ఈ సందర్భంగా ఏఎంసీ ౖచెర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ మానాల గ్రామం రైతులు మొక్కజొన్న పండించడంలో జిల్లా కే ఆదర్శంగా నిలిచారు. మక్కలు మద్దతు ధర 2400 ఉన్నందున బ్రోకర్లను నమ్మి మోపోవద్దని తెలిపారు. లంబాడి సోదరులందరూ ప్రత్యేకంగా మొరపెట్టుకొని మండల మోహన్ రెడ్డి గారు శీనన్న గారి ద్వారా ఈ యొక్క కేంద్రాన్ని ఇక్కడికి మార్కెట్ పరిధిలో ఉన్న బీసీ ఎంఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ప్రోత్సహించారు ప్రత్యేక ధన్యవాదాలు రాష్ట్రంలో యూరియా కొరత ఉన్నా స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో ఎలాంటి యూరియా కొరత లేకుండా చూశారు. వేములవానియోజకవర్గం లో అత్యధిక సామర్థం గోదాంల ఏర్పాటు, మార్క్ ఫెడ్,ఎఫ్సీఐ, వేర్ హౌస్ గోదాం ల తో యూరియా కొరత లేకుండా కృషిచేయటం జరిగిందని ఈ జి ఎస్ ద్వారా గోదాం లు ఏర్పాటు చేసుకోవాలనిరైతులను ఎస్ పి ఓ సభ్యులను కోరారు. ఫెర్టిలైజర్, విత్తనాలు, ఎరువులుకూడా ఎస్ పి ఓద్వారా కొనుగోలు చేసి గోదాంలో నిల్వ చేసి అమ్మడంద్వారా నాణ్యమైన విత్తనాలు ఎరువులు రైతులకు లాభం కలుగుతుందని కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మెన్లు కొలుగురి దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి మాక్స్ చైర్మెన్ తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ గంగన్న నాయకులు చెరుకు జాన్ బాల ముకుందం లక్ష లక్ష ృణ్ అది మల్లారెడ్డి నారాయణ రెడ్డి సత్తిరెడ్డి చంద్ర రెడ్డి రాజిరెడ్డి రత్నాకర్ రెడ్డిరవి రాజేష్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ వార్త

## అభిమానికి నూతన బైక్ అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



తన అభిమాన నాయకుడు ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యే గా గెలువాలని వేములవాడ పట్టణం నాంపల్లి కి చెందిన కదురు బాలయ్య గత ఎన్నికల్లో తను నిత్యం అమ్మే కూరగాయల బండిని తన ప్రచార సాధనంగా చేసుకొని మైక్ లో జననేత ఆది శ్రీనివాస్ గెలిపించండి అంటూ తిరుగుతూ ప్రచారం నిర్వహించారుప్రజా ఆశీర్వాదంతో ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యేగా విజయం సాధించారుగతంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాంపల్లి శాల రామన్నపల్లి లో కదూరు బాలయ్య ఇంటికి వెళ్లి వారి దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు.. తన ఎన్నికల్లో మైక్ ద్వారా ప్రచారం చేసి గెలుపులో భాగస్వామ్యం కావడం పట్ల ధన్యవాదాలు తెలిపారు...అ సమయంలో తన బైక్ పాడైపోయిన విషయం ప్రభుత్వ విప్ కు తెలుపుగా వెంటనే కదురు బాలయ్యకు నూతన బైక్ ను కొని ప్రభుత్వ విప్ బాలయ్యకు అందించారు

## శ్రీ సాయిరాం దంత వైద్యశాల ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్,ప్రభాతవార్త

పట్టణంలో గత 20 సంవత్సరాలుగా దంత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సోమవరపు సతీష్ కుమార్ డెంటల్ క్లినిక్ నూతన భవనంలోకి మార్చగా సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ కు ప్రభుత్వ విప్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ సతీష్ మాట్లాడుతూ దంత వైద్య సేవలో తమ నూతన క్లినిక్ లో అధునాతన వైద్యపరికారలతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. తమ ఆసుపత్రిలో అందిస్తున్న అధునాతన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతును రాజును చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:

ౖతులను రాజుగా చూడాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష ్యమని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండలం సుద్దాలలోని శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్నీ సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు . రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు. పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు,నాయకులు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్



ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు.అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), అశ్విని తానాజీ వాకడే(స్థానిక సంస్థలు),నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి కలెక్టర్ దరఖాస్తులు సోమవారం స్వీకరించారు. మొత్తం 369 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు, ఇళ్ల వివరాలు, చనిపోయిన జంతువుల వివరాలు ఎస్డీఆర్ఎఫ్ కింద నమోదు చేయాలని తహసీల్దార్లకు సూచించారు. దెబ్బతిన్న భవనాలు, ట్యాంకులు, రోడ్ల వివరాలు నమోదు చేయాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖలను ఆదేశించారు.తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ఆవరణలను శుభ్రం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.



# 2వ కార్తీక సోమవారం భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామిదేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద రెండవ కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. కార్తీక మాసం ప్రతి సోమవారం స్వామివారికి అనుబంధ పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, లింగార్చనలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజలు, నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు, లింగర్చానలు వంటి వివిధ సేవలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేశారు.



# భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపిన అల్ఫోర్స్ విద్యార్థులు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

మహిళా క్రికెట్ చరిత్రలో నూతన అధ్యయనానికి నాంది పలకడమే కాకుండా చరిత్ర పుటల్లో నిలిచిపోయే విధంగా చారిత్రాత్మక విజయాన్ని అందించిన భారత మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలుచుకున్న సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మహిళా క్రికెట్ జట్టు సమిష్టిగా రాణిస్తూ ఎన్నో విజయాలను సొంతం చేసుకుంటున్నాయని తెలిపారు.చాలా చక్కటి సమన్వయంతో కోచ్ అమోల్ ముజుందార్ మార్గదర్శకమున మ్యాచ్లను గెలవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.మహిళా క్రికెట్ జట్టు అన్ని రంగాలలో చాలా గొప్పగా రాణించడమే కాకుండా టైటిల్ గెలవడమే లక్ష్యంగా కృషి చేసినదన్నారుపలు రికార్డులను తిరగ రాయడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు.ముంబైలో దక్షిణాఫ్రికా తో జరిగినటువంటి ఫైనల్ మ్యాచ్ లో ఓవరాల్ టీం గా అద్భుత ప్రదర్శన కనబరిచి విశ్వ విజేతగా నిలవడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు..



# కండ్లపల్లి చెరువుపై పలు మార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదు

## ప్రజావాణిలో కలెక్టర్ ను కలిసిన గంగపుత్రులు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం ఉప్పరపేట గ్రామ సమీపంలో ఉన్న కండ్లపెల్లి చెరువు గత కొన్ని రోజుల క్రితం చెరువు కట్ట కుంగడం,కట్టకు నేర్రలు రావడం జరిగిందిఈ విషయం పై 2025 నవంబర్ 03 సోమవారం రోజున ప్రజావాణి లో గంగపుత్రులు అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు ఈ చెరువు మీద సుమారు ఒక 600 పై గంగపుత్ర కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని కట్టకింద కొన్ని ఎకరాల వరకు పంట సాగు చేయడం జరుగుతుంది అని ఈ చెరువు కట్ట కిందనే కొన్ని గ్రామాలు ఉన్నందున ఒకవేళ కట్టకు ఏమైనా జరగరాని హాని జరిగితే తీవ్ర పంట నష్టము ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగే అవకాశాలు చాలా ఉన్నాయి అని అధికారులకు విన్న వించుకున్నారు ఈ విషయం పై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన, వార్తలలో ప్రచురించిన కానీ అధికారులు పట్టించుకోవడం లేదు అని గంగపుత్రులు వాపోతున్నారు.నీటిమట్టం పెరిగితే కట్టకు గండి పడే అవకాశం మెండుగా ఉన్నాయి అని గత వారం క్రింద కురిసిన వర్షానికి కట్ట మరింత కుంగడం,పగుళ్ల రావడం జరిగిందని.దీన్ని ఇలాగే నిరక్ష్యం చేస్తే తప్పకుండా కట్టకు గండి పడి అందరికి నష్టం కలుగుతోందని వివరించారు దీనిని వీలైనంత త్వరగా మరమ్మతులు చేసి స్థానిక గంగపుత్రుల జీవనోపాధి సహకరించాలని గంగపుత్రులు ప్రజావాణిలో వినతి పత్రాన్ని సమర్పించారు



# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.

## గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోళ్ళు ఎమ్మెల్యే విజయ రమణారావు

**ఓదెల,ప్రభాతవార్త:**

ఓదెల మండలం కొలనూరు, గోపరపల్లి గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించినారు సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా సింగిల్ విండో అలాగే ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతులకు అండగా ఉంటుందని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తారని అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల సంక్షేమం కోసం ఎన్నో మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు అనంతరం ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా పెద్దమ్మతల్లికి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కు సంఘం అధ్యక్షులు కమిటీ నిర్వాహకులు ఘనంగా శాలువాతో సన్మానించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్సాగర్ రెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ లు ఆకుల మహేందర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి నాయకులు సామ ఢిల్లీ శంకర్ , కుంచం మల్లయ్య,గుండేటి మధు, నీర్ల శ్రీనివాస్ , బైరి రవి, సిరిసెట్టి రాహుల్, రెడ్డి రజినీకాంత్,అమ్ముల బిక్షపతి, కంకణాల భాస్కర్ రెడ్డి, మధ్యల నరసయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు జంగా కొమురయ్య, శ్రవణ్, సీఈఓ అంజిరెడ్డి ,ఏపిఎం సంపత్, ప్రజా ప్రతినిధులు సింగిల్ విండో డైరెక్టర్లు ఆలయ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మాతా శిశు ఆసుపత్రి తనిఖీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కేంద్రంలో మాత శిశు హాస్పిటల్ ను, ఆక్సిజన్ ప్లాంట్ ను సందర్శించి అందుబాటు లో ఉన్న పడకలు,ఆక్సీజన్, డ్రగ్స్,స్టాఫ్ హాజరు రిజిస్టర్ పరిశీలించి సంబంధిత వివరాలు తెలుసుకొని వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సమీక్షలో పలు అంశాలు ఆసుపత్రిలో మందులు పూర్తి వివరాలు, కొత్త ఆక్సీజన్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిగింది అని ఆక్సిజన్ ఉపయోగించడం,డ్రగ్స్ విషయం లో కొంత నిధులు అవసరం ఎమ్మెల్యే దృష్టికి రాగా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడడం జరిగింది స్పందించిన మంత్రి విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు కృషి చేస్తానని అన్నారు.హాస్పిటల్ స్టాఫ్ హాజరు రిజిస్టర్ పరిశీలించి ఆసుపత్రిని తనిఖీ చేయటం జరిగింది...మాతా శిశు ఆసుపత్రిలో చుట్టూ పక్కన 4 జిల్లాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుంది అని ఆసుపత్రిని విస్తరించే విధంగా 200 కోట్ల తో 230 పడకల ఆసుపత్రి రావడం జరిగింది అని టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయిందని అధికారులు తెలిపారని ఎమ్మెల్యే అన్నారు.క్రిటికల్ కేర్ యూనిట్ కూడా పూర్తి అయింది అని త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్ర మంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సునీల్, సూపరిండెంట్ కృష్ణమూర్తి ఆర్ ఎం ఓ లు డా. సుమన్ మోహన్ రావు,డా. గీతిక,డా.నవీన్ ,పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ు జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్,తేలుకుంట గ్రామాల్లో సింగిల్ విండో,ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో,అధికారులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల రావు,బొజ్జ శ్రీనివాస్,తీగల కనకయ్య,గొట్టం హనుమంత రెడ్డి,తొంటి మధుకర్,కాల్వ మల్లేష్,గాగిరెడ్డి దేవేందర్ రెడ్డి,ఏఈఓ కిరణ్మయి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం కొలనూరు, గోపరపల్లి గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించినారు సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా సింగిల్ విండో అలాగే ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతులకు అండగా ఉంటుందని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తారని అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల సంక్షేమం కోసం ఎన్నో మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు అనంతరం ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా పెద్దమ్మతల్లికి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కు సంఘం అధ్యక్షులు కమిటీ నిర్వాహకులు ఘనంగా శాలువాతో సన్మానించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్సాగర్ రెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ లు ఆకుల మహేందర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి నాయకులు సామ ఢిల్లీ శంకర్ , కుంచం మల్లయ్య,గుండేటి మధు, నీర్ల శ్రీనివాస్ , బైరి రవి, సిరిసేట్టి రాహుల్, రెడ్డి రజినీకాంత్,అమ్ముల బిక్షపతి, కంకణాల భాస్కర్ రెడ్డి, మధ్యల నరసయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు జంగా కొమురయ్య, శ్రవణ్, సీఈఓ అంజిరెడ్డి ,ఏపిఎం సంపత్, ప్రజా ప్రతినిధులు సింగిల్ విండో డైరెక్టర్లు ఆలయ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించాలి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే పిల్లలలో కనీసం 90శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కలెక్టరేట్‌లో విద్యా ప్రమాణాల పెంపుపై సుల్తానాబాద్, ముత్తారం, జూలపల్లి, ధర్మారం, ఎలిగేడు, కమాన్‌పూర్ మండలాలకు సంబంధించిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెడ్ మాస్టర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో కనీసం 90శాతం విద్యా సంవత్సరం ముగిసే నాటికి విద్యా ప్రమాణాలు కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక తరగతులలో చదివే విద్యార్థులకు ప్రతి రోజు కనీసం అర గంట సమయం తెలుగు, ఇంగ్లీషు పట్టణం స్కిల్స్ పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. లెక్కలకు సంబంధించి పిల్లలకు మల్టిప్లికేషన్, డివిజన్ రావడం లేదని , దీనిపై ఉపాధ్యాయులు దృష్టి సారించి పిల్లలకు అర్థమయ్యే విధంగా నేర్పాలని అన్నారు. ప్రతి పాఠశాల రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించుకుంటూ వాటి పురోగతిని రివ్యూ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పాఠశాలల హెడ్ మాస్టర్‌లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## పంట నష్టపరిహారం ఎకరానికి 30వేలు ఇవ్వాలి

బచ్చన్నపేట, నవంబరు 3 ప్రభాతవార్త :

మొంథా తుఫాన్ వలన దెబ్బతిన్న పంటలకు పంట నష్టపరిహారం ఎకరానికి రూ.30వేలు ఇవ్వాలని బిజేఎల్పీ నేత, బిజెపి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో గద్ద కుమారస్వామి అనే రైతుకు సంబంధించిన పంట పొలాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడితో కలిసి మొంథా తుఫాన్‌కు నష్టపోయిన పంటను నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు పండించినటువంటి పంట చేతికి వచ్చిన తర్వాత మొంథా తూఫాన్ కి పూర్తిగా నేలమట్టం అయ్యింది. ఐతే గ్రామంలో ఎటువంటి పంట నష్టంజరగలేదని అధికారులు పంటనష్టం వివరాలు పంపించకపోవడం, తీరా ఇక్కడికి వస్తే పూర్తిగా పంటనష్టం జరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కానీ అధికారులు పంపిన దానిలో గ్రామంపేరుగాని రైతు పేరు గాని లేకపోవడం వలన రైతుకు జరిగిన నష్టం ఎక్కడ లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదులక్షల ఎకరాల పంటనష్టం జరిగిందని ప్రభుత్వం ఒకవైపు చెబుతుండగా కానీ 10లక్షల ఎకరాల పంటనష్టం జరిగిందని రైతుసంఘాలు చెబుతున్నాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నిఎకరాల పంటనష్టం జరిగిందో.. నష్ట పరిహారం ఎప్పటిలోగా ఇస్తారో ప్రభుత్వం ఇంకా ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. కేవలం నష్టపరిహారం ఇస్తామని పేపర్ ప్రకటనలు తప్ప ఇంతవరకు రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం చాలా బాధాకరం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఎకరానికి 20వేలు నష్టపరిహారం ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మీరు ఈరోజు ముఖ్యమంత్రి అయిన తర్వాత కేవలం రైతులకు నష్టపరిహారం 10వేలు ఇస్తానని చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రతిరైతు కు ఎకరానికి 30వేలు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్‌చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్షినర్సయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకలా ఉమరాణి, రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్, బల్ల శ్రీనివాస్, బేజడి బీరప్ప, మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, చిమ్ముల నరేందర్ రెడ్డి, కురెళ్ళ వెంకన్న, శశిధర్‌రెడ్డి, మండల నాయకులు పెండం నాగేష్, చక్రపాణి, రమేష్, వెంకటేష్, రాంబాబు, సాంబయ్య పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ఫసల్‌బీమా యోజన పథకం అమలుచేయాలి

### - ప్రభుత్వం పంటనష్టపరిహారం వెంటనే చెల్లించాలి

### - బీజేపీ నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నర్మెట, నవంబరు 3 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా భారీ వర్షాభావంతో పంటనష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ ఫ్లోర్ లీడర్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజ్‌నాయక్ ఆధ్వర్యంలో తుఫాన్‌వల్ల వర్షాలతో నష్టపోయిన పంటలను, వర్షంవల్ల 120గొర్లు కొట్టుకుపోయిన రైతును బిజెపి ఫ్లోర్ లీడర్ నిర్మల్ శాసనసభ్యులు అల్లేటి మహేశ్వర్‌రెడ్డి



పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ "మొంథా తుఫాను ప్రభావం వలన చేతికొచ్చిన పంటలు నేలపాల య్యాయని, ప్రకృతి వైపరీత్యాలవల్ల పంటలకు నష్టం జరిగినప్పుడు, అన్నదాతలను ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(పీఎంఎఫ్‌బీవై) పథకాన్ని రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని, నష్టపోయిన పంటలని సంబంధిత అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, తెగిపోయిన అంతర్గత రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రమేష్, కిషన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగుని సురేష్, రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప, బల్ల శ్రీనివాస్, శశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమారాణి, మాజీ జిల్లా కార్యదర్శి సోకం అనిల్‌కుమార్, భైరవుని ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు రంగుమురళి, షాతెల్లి రాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు రాజబోయిన జహంగీర్, మెతుకు సిద్ధులు, బిజెపి మండల ప్రధానకార్యదర్శిలు చెవుల రాజు, ధరావత్ వినోద్, మండల కార్యదర్శి పాతూరి నారాయణరెడ్డి, గోపాలచారి బీజేవైఎం మండల అధ్యక్షులు బొల్లం అవినాష్, భూత్ అధ్యక్షులు శివ, కూటం హరిబాబు, రమేష్, శేఖర్, సోషల్ మీడియా మండల కన్వీనర్, మోహన్ భాష, బనోత్ శేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత వంట శాల స్థలంలోనే కొత్తది నిర్మాణం చేపట్టాలి

### పెద్దపల్లి కలెక్టర్‌కు వినతి

ముత్తారం, ప్రభాతవార్త:

పాత వంట శాల స్థలంలోనే కొత్త వంట శాల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు సీతంపేట ప్రాథమిక పాఠశాల 2చెర్మన్ లింగం రాజమణి విజ్ఞప్తి చేశారు. మండలంలోని సీతంపేటలో ప్రాథమిక పాఠశాలను ఆనుకొని పక్కన ఉన్న గుంట స్థలంలో వంట శాల గది ఉందని, అది శిథిలావస్థకు చేరడంతో కొత్త వంశాల గది నిర్మాణం మంజూరు అయ్యిందని తెలిపారు. అయితే ఎఈ పాత వంట శాల స్థలంలో కాకుండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో కడుతున్నారని, దీని వల్ల విద్యార్థులకు సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. పాత వంట శాల స్థలంలోనే కొత్తది నిర్మాణం చేపట్టేలా ఎఇకి ఆదేశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులున్నారు.